



మా కలం - సామాన్యుడి బలం

# స్వర్ణసాగరం

www.swarnasagaram.in జాతీయ తెలుగు దినపత్రిక

ఆంధ్రప్రదేశ్ తెలంగాణ | సంపుటి : 6 | సంచిక : 06 | పేజీలు : 69 | ఎడిటర్ : డా.దామా విజయ్ కుమార్ | ఆదివారం 9 మార్చి 2025 | వెల : 2-00




## మహిళలపై అలా ప్రవర్తిస్తే కఠిన చర్యలు

- పవన్ కల్యాణ్ మాస్ వార్నింగ్
- సమాజ నిర్మాణానికి నిజమైన వాస్తు శిల్పి... స్త్రీ మూర్తి
- తన కుటుంబాన్ని చక్కదిద్దడం నుంచి పరిపాలన, కార్యనిర్వహణ, వాణిజ్య వ్యాపారాలు, పరిశ్రమల నిర్వహణ వరకూ ప్రతి విభాగంలో మహిళామణులు తమ బాధ్యతను దిగ్విజయంగా పోషిస్తున్నారు

**స్వర్ణసాగరం అమరావతి**

సమాజ నిర్మాణానికి నిజమైన వాస్తు శిల్పి... స్త్రీ మూర్తి అని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా మహిళలకు పవన్ కల్యాణ్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు శనివారం నాడు ఓ ప్రకటన విడుదల చేశారు. తన కుటుంబాన్ని చక్కదిద్దడం నుంచి పరిపాలన, కార్యనిర్వహణ, వాణిజ్య వ్యాపారాలు, పరిశ్రమల నిర్వహణ వరకూ - మిగతా3లో

## మహిళాభివృద్ధితోనే సమాజాభివృద్ధి

- ఎంత మంది చదువుతుంటే అంతమందికీ 'తల్లికి వందనం'
- ప్రపంచాన్ని మెప్పించే శక్తి మహిళలకు ఉంది
- మహిళలు పారిశ్రామిక వేత్తలుగా ఎదిగేందుకు ప్రోత్సహిస్తాం
- దేశం కోసం అధిక సంతానం కనాలి
- మహిళలు, పిల్లల భద్రతే లక్ష్యంగా శక్తి టీమ్స్
- మార్కాపురంలో నిర్వహించిన మహిళా దినోత్సవంలో సీఎం చంద్రబాబు



**స్వర్ణసాగరం మార్కాపురం/అమరావతి:**

మహిళా సాధికారతకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు వ్యాఖ్యానించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం ప్రపంచవ్యాప్తంగా ఉన్న మహిళల బలాన్ని, శక్తిని సూచిస్తుందని తెలిపారు. సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా ముఖ్యమంత్రి చంద్రబాబు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా తెలుగింటి ఆడపడుచులకు, మాతృసమానులైన మహిళామణులకు శుభాకాంక్షలు చెప్పారు. మహిళా దినోత్సవం జరుపుకోవటం ఆనవాయితీ కాదు... ఇది సమాజ బాధ్యత అని ఉద్ఘాటించారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి మహిళా సాధికారత కోసమే పనిచేస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. మహిళలకు ఆస్తిలో వాటా కల్పించడం నుంచి విద్య, ఉద్యోగాలు, రాజకీయాల్లో - మిగతా3లో



## మహిళలకు ప్రతీ నెల రూ. 2,500!

- 'మహిళా సమృద్ధి యోజనా' పథకంలో భాగంగా ఈ హామీని అమలు చేయాలని నిర్ణయం
- ఈరోజు మహిళల దినోత్సవం. మన క్యాబినెట్ సమావేశం కూడా అందుకే ఈరోజున పెట్టాం
- మహిళా సమృద్ధి యోజనా పథకానికి క్యాబినెట్ ఆమోదం తెలిపింది
- ఈ హామీని ఢిల్లీ ఎన్నికల ప్రచారంలో ప్రజలకు ఇచ్చాం
- దాన్ని ఇప్పుడు అమలు చేయబోతున్నాం'
- ఢిల్లీ సీఎం రేఖా గుప్తా



## నేను ప్రపంచంలోనే అత్యంత ధనవంతుడిని

- నవ్సరి సభలో ప్రధాని మోదీ కీలక వ్యాఖ్యలు!
- నా జీవితంలో కోట్లాది మంది తల్లులు, సోదరీమణుల ఆశీస్సులు ఉన్నాయి
- అభివృద్ధి చెందిన భారతదేశం వైపు మహిళలను గౌరవించడం తొలి అడుగు
- మహిళా దినోత్సవం, మాతృభూమి గుజరాత్‌లో జరుపుకోవడం సంతోషంగా ఉంది
- నేడు భారతదేశం మహిళల నేతృత్వంలోని అభివృద్ధి మార్గంలో పయనించింది



## కాంగ్రెస్ నకిలీ నేతలకు బుద్ధి చెప్పాలి

- కాంగ్రెస్ నేతలపై రాహుల్ గాంధీ సంచలన వ్యాఖ్యలు
- కాంగ్రెస్ నేతలు బీజేపీకి బీ-టీమ్‌గా వ్యవహరిస్తున్నారు
- గుజరాత్‌లో సగం మంది కాంగ్రెస్ నేతలు బీజేపీతో చేతులు కలిపారు.
- బీజేపీకి అనుకూలంగా పనిచేస్తున్నారు.
- బీజేపీకి బీటీమ్‌గా ఉన్న వారిని బయటకు పంపుతాం.

## వాకాడు ఎక్సైజ్ పై చర్యలు తీసుకోండి

### ఎక్సైజ్ కార్యాలయం ముందు బీసీ నేతల నిరసన

వాకాడు స్వర్ణసాగరం మార్చి 8 :





వాకాడు ఎక్సైజ్ సీఐ ప్రసాద్ కోట మండలం గీత కార్మికుడు ఉప్పల వెంకటేశ్వర్లుపై అమాను షంగా దాడి చేశారంటూ శుక్రవారం వాకాడు పోలీస్ స్టేషన్లో బాధితులు ఫిర్యాదు చేసిన విష యం విధితమే. ఈ విషయం అన్ని పత్రికల్లో వార్తలు ప్రచురితమవడంతో తిరుపతి జిల్లా బీసీ సంఘం నేతలు శనివారం వాకాడు ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ ఎదుట బైఠాయించి నిరసన చేప ట్టారు. గీత కార్మికుడిని కొట్టిన సీఐ ప్రసాదుపై చర్యలు తీసుకోవాలని నినదీస్తూ ఆందోళన చేపట్టారు. విషయం తెలుసుకున్న గూడూరు ఎక్సైజ్ ఏఈఎస్ ఉహసిరి వాకాడు ఎక్సైజ్ కార్యాల యంకు చేరుకుని బీసీ నేతలతో చర్చించారు. సీఐపై విచారణకు ఆదేశిస్తున్నట్లు ఆమె తెలి పారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం తిరుపతి జిల్లా అధ్యక్షులు తురక అమరనాధ్, ఉపాధ్య క్షులు అట్ల చెంచయ్య, కిషోర్ నేతలు జడపల్లి వెంకటేశ్వర్లు, కొండా రామారావు, బొట్టికాయల చంద్రశేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీగా ఎవరెవరో!

- నామినేషన్ల దాఖలుకు రేపే గడువు
- టీడీపీ ఆశావహుల్లో ఉత్కంఠ
- 4 సీట్లకు 25 మందికి పైగా రేసులో
- ఎంపికపై అధిష్ఠానం భారీ కసరత్తు
- సీనియర్లు, బీసీ, ఎస్సీలకే ప్రాధాన్యం
- నేడు అభ్యర్థులను ప్రకటించే చాన్స్
- 2027 నాటికి అందుబాటులోకి
- రానున్న మరో 23 స్థానాలు
- అప్పుడు న్యాయం చేస్తామని నేతలకు
- నచ్చచెబుతున్న పార్టీ అధిష్ఠానం

**స్వర్ణసాగరం అమరావతి**

తెలుగుదేశం పార్టీలో ఎమ్మెల్సీ పదవుల కోసం ఆశావహుల జాబితా చాలా పెద్దగానే ఉంది. 4 స్థానాలకు ఏకంగా సుమారు 25 మందికి పైగా రేసులో ఉన్నారు. దీంతో అభ్యర్థులను ఖరారు చేసేందుకు టీడీపీలో భారీ కసరత్తే నడుస్తోంది. ఎమ్మెల్యేల కోటాలో ఎమ్మెల్సీ ఎన్నికలకు నామినేషన్లు వేసేందుకు సోమవారం ఆఖరి రోజు. గడువు దగ్గర పడటంతో ఆశావహుల్లో తీవ్ర ఉత్కంఠ నెలకొంది. ఆదివారం అభ్యర్థులను ఖరారు చేసే అవకాశముంది. ప్రస్తుతం ఎన్నికలు జరుగుతున్న ఐదు స్థానాల్లో ఒకదాన్ని జనసేన నాయకుడు నాగబాబుకు కేటాయించడం, ఆయన నామినేషన్ దాఖలు చేయడం కూడా జరిగిపోయింది. మిగిలిన నాలుగు స్థానాలను టీడీపీ అభ్యర్థులకే కేటాయించనున్నారు. ప్రస్తుతం ఖాళీ అయిన ఎమ్మెల్సీ స్థానాల్లో నలుగురు బీసీ, ఒక కాపు సామాజిక వర్గం నేతలు ఉన్నారు. ఒక స్థానాన్ని జనసేన కోటాలో కాపు సామాజిక వర్గం ద్వారా భర్తీ చేస్తున్నారు. మిగిలిన నాలుగు స్థానాల్లో ఈసారి బీసీ, ఎస్సీలకు ప్రాధాన్యం ఇవ్వాలని టీడీపీ అధిష్ఠానం భావిస్తోంది. ఎమ్మెల్సీ సీట్ల ఖరారులో సీనియర్లకు ప్రాధా న్యం ఇస్తారా లేక జూనియర్లను ప్రోత్సహిస్తారా అన్న చర్చ టీడీపీలో జరుగుతోంది. మంత్రివర్గ కూర్పులో అధికశాతం జూనియర్లకు అవకాశం కల్పించారు. మండలిలో 2027 వంకు వైసీపీ ఆధిపత్యం కొనసాగనున్న నేపథ్యంలో సీనియర్లకు, బలంగా గళం వినిపించే వారికి అవకాశం ఇవ్వాలని పార్టీ పెద్దలు యోచిస్తున్నారు. వీరిలోనూ ప్రాంతాలు, సామాజిక వర్గాల వారీగా కసరత్తు చేసి అభ్యర్థులను ఖరారు చేయనున్నారు.

**ఎందరో ఆశావహులు...**

అభ్యర్థుల ఎంపికలో సీనియర్లకు అవకాశం ఇస్తే అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ నిర్ణయం మేరకు తమ సీట్లను త్యాగం చేసిన వారికి తొలి ప్రాధాన్యం ఉంటుందని భావిస్తున్నారు. అలాంటి



వారిలో పిఠాపురం మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ ముందుంటారు. పిఠాపురంలో జనసేన అధినేత పవన్ కల్యాణ్ కోసం వర్మ తన సీటును త్యాగం చేశారు. ప్రస్తుతం పవన్ సోదరుడు నాగబాబు కూడా ఎమ్మెల్సీగా వెళుతున్న నేపథ్యంలో వర్మకు ఇవ్వకుంటే అది కేడర్‌కు తప్పుడు సంకేతాలను పంపుతుందన్న ప్రచారం ఉంది. దీంతో వర్మకు దాదాపు ఖాయమన్న ప్రచారం ఉంది. వర్మతో పాటు అసెంబ్లీ ఎన్నికల్లో సీట్లు దక్కనివారిలో దేవినేని ఉమ, కొమ్మాలపాటి శ్రీధర్, ప్రభాకర్ చౌదరి వంటి వారు ఉన్నారు. ఇక బీసీ కోటాలో బుద్దా వెంకన్న, బీదా రవిచంద్ర, జంగా కృష్ణమూర్తి వంటి వారు రేసులో ఉన్నారు. వీరిలో జంగా కృష్ణమూర్తి ప్రస్తుతం టీటీడీ బోర్డు సభ్యుడిగా ఉన్నారు. బీసీల్లో గవర సామాజికవర్గానికి - మిగతా3లో

# నేను ప్రపంచంలోనే అత్యంత ధనవంతుడిని

భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గుజరాత్ పర్యటనలో ఉన్నారు. ఇక్కడ ఆయన నవ్సరిలోని లఖ్పతి సోదరీమణులతో సమావేశమయ్యారు. నవ్సరిలో జరిగిన కార్యక్రమంలో ప్రధాని మోదీ ప్రసంగిస్తూ, 'నా జీవితంలో కోట్లాది మంది తల్లులు, సోదరీమణుల ఆశీస్సులు ఉన్నాయి, నేను ప్రపంచంలోనే అత్యంత ధనవంతుడిని. అభివృద్ధి చెందిన భారతదేశం వైపు మహిళలను గౌరవించడం తొలి అడుగు అని ఆయన అన్నారు. ప్రధాని మోదీ ఇక్కడ ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా జరిగిన బహిరంగ సభలో ప్రసంగించారు. దీనికి ముందు, అతను ఓపెన్ జీప్‌లో హెలిప్యాడ్ నుండి దాదాపు 700 మీటర్ల రోడ్ షో చేయడం ద్వారా వేదిక వద్దకు చేరుకున్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా ప్రధాని మోదీ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. అందుకే మహిళా పోలీసు సిబ్బందిని మాత్రమే భద్రతా సిబ్బందిగా నియమించారు. ఇది దేశంలోనే తొలిసారిగా జరుగుతోంది.

ప్రపంచంలోనే అత్యంత ధనవంతుడిని అని గర్వంగా చెప్పుకోగలను అని ప్రధానమంత్రి మోదీ అన్నారు. నా జీవిత ఖాతాలో కోట్లాది మంది తల్లులు, సోదరీమణులు, కుమార్తెల ఆశీర్వాదాలు ఉన్నాయి. ఈ ఆశీర్వాదాలు నిరంతరం పెరుగుతున్నాయి. అందుకే ప్రపంచంలోనే అత్యంత ధనవంతుడిని అని చెబుతున్నానని ప్రధాని స్పష్టం చేశారు.



బహిరంగ సభలో ప్రసంగిస్తూ ప్రధాని మోదీ, మహిళా దినోత్సవం, మాతృభూమి గుజరాత్‌లో జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఈ ప్రత్యేక రోజున ఇంత పెద్ద సంఖ్యలో మహిళలు హాజరై, వారి ప్రేమ, ఆప్యాయత, ఆశీర్వాదాలకు నేను మాతృశక్తికి శిరస్సు వంచి నమస్కరిస్తున్నానని మోదీ అన్నారు. గుజరాత్ సఫల్ – గుజరాత్ మైత్రి అనే రెండు పథకాలను ప్రధాని మోదీ ఇక్కడి నుంచి ప్రారంభించారు. అనేక పథకాల నుండి డబ్బును నేరుగా మహిళల బ్యాంకు ఖాతాలకు బదిలీ చేయడం జరిగింది. దీనికి అభినందనలు తెలిపిన ప్రధాని మహిళలకు అంకితం చేస్తున్నట్లు తెలిపారు.

నేడు భారతదేశం మహిళల నేతృత్వంలోని అభివృద్ధి మార్గంలో పయనించిందని ఆయన అన్నారు. మా ప్రభుత్వం మహిళల జీవితాల్లో గౌరవం, సౌలభ్యం రెండింటికీ అత్యంత ప్రాధాన్యతనిస్తుంది. కోట్లాది మంది మహిళలకు మరుగుదొడ్లు నిర్మించడం ద్వారా వారి గౌరవాన్ని పెంచామన్నారు. కోట్లాది మంది మహిళలను వారి ఖాతాలను తెరవడం ద్వారా బ్యాంకింగ్‌కు అనుసంధానించామన్నారు. ఉజ్వల సిలిండర్లను అందించడం ద్వారా, మహిళలను పొగ వంటి సమస్యల నుండి రక్షించామని ప్రధాని మోదీ తెలిపారు. సామాజిక స్థాయిలో, ప్రభుత్వ స్థాయిలో, పెద్ద సంస్థలలో, మహిళలకు మరింత ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుంది అది రాజకీయ రంగం అయినా, క్రీడా రంగం అయినా, న్యాయవ్యవస్థ అయినా, పోలీసులైనా.. దేశంలోని ప్రతి రంగంలోనూ, ప్రతి కోణంలోనూ మహిళల జెండా ఎగురుతోందని ప్రధాని పేర్కొన్నారు. దేశ ఆత్మ గ్రామీణ భారతదేశంలో నివసిస్తుందని గాంధీజీ చెప్పేవారు అని ప్రధాని మోదీ సమావేశంలో అన్నారు. గ్రామీణ భారతంఆత్మ గ్రామీణ మహిళల సాధికారతలో నివసిస్తుందని దానికి మరో వాక్యాన్ని జోడిస్తున్నానన్నారు అందుకే ఎన్డీయే ప్రభుత్వం మహిళల హక్కులకు, మహిళలకు కొత్త అవకాశాలకు అత్యంత ప్రాధాన్యతనిచ్చిందని ప్రధాని గుర్తు చేశారు.

# కర్నాటకలో ఇజ్రాయిలీ టూరిస్టు, మరో మహిళపై గ్యాంగ్ రేప్

బెంగుళూరు: కర్నాటకలో ఇద్దరు మహిళలపై సామూహిక అత్యాచారం జరిగింది. 27 ఏళ్ల ఇజ్రాయిల్ పర్యాటకులరాలితో పాటు ఓ హోమ్‌స్టే ఓనర్‌పై గ్యాంగ్ రేప్‌కు పాల్పడ్డారు. కొప్పాల్‌లో ఉన్న తుంగభద్ర కెనాల్ వద్ద గురువారం రాత్రి ఈ ఘటన జరిగింది. దాడికి పాల్పడ్డ నిందితులు.. మహిళలతో కలిసి ఉన్న మరో ముగ్గుర్ని కాలువలోకి తోసివేశారు. అమెరికాకు చెందిన డేనియల్, మహారాష్ట్ర పర్యాటకుడు పంకజ్‌లు కాలువ నుంచి ప్రాణాలతో బయటకు వచ్చారు. అయితే ఒడిశాకు చెందిన బిబాష్ అనే వ్యక్తి ఆచూకీ లేదు. నిందితుల్ని త్వరలో అరెస్టు చేయనున్నట్లు పోలీసులు వెల్లడించారు. సామూహిక అత్యాచారానికి గురైన ఇద్దరు మహిళలు ప్రస్తుతం ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. డిన్నర్ చేసి తుంగభద్ర లెఫ్ట్ బ్యాంక్ కెనాల్ వద్ద విహారానికి వెళ్లిన సమయంలో బైక్‌పై వచ్చిన వ్యక్తులు తమపై దాడి చేసినట్లు హోమ్‌స్టే ఓనర్ తన ఫిర్యాదులో పేర్కొన్నది. పెట్రోల్ ఎక్కడ దొరుకుతుందని అడిగారని, ఆ తర్వాత డబ్బులు డిమాండ్ చేశారని చెప్పింది. డబ్బులు ఇచ్చేందుకు నిరాకరించడంతో, వాళ్లు పర్యాటకులపై దాడి చేశారని, మహిళల్ని రేప్ చేసినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. నేరానికి పాల్పడిన తర్వాత బైక్‌పై పారిపోయినట్లు చెప్పారు. పర్యాటకుల్లో ఇద్దరు విదేశీయులు



ఉన్నారని, దాంట్లో ఓ ఇజ్రాయిలీ మహిళ ఉన్నట్లు కొప్పాల్ ఎస్పీ రామ్ అరసిద్ధి తెలిపారు. అగ్నిమాపక సిబ్బంది, పోలీసు డాగ్ స్క్వాడ్.. మిస్సింగ్ టూరిస్టు గురించి వెతుకుతున్నారు. అత్యాచారానికి గురైన మహిళలు ఆస్పత్రిలో కోలుకుంటున్నారు. వాళ్లను ప్రైవేటు ఆస్పత్రికి తరలించనున్నట్లు పోలీసులు తెలిపారు. మహిళలు ఇచ్చిన ఫిర్యాదు ధారంగా.. రేప్, గ్యాంగ్ రేప్, దొంగతనం కేసు బుక్ చేశారు. నిందితుల్ని గుర్తించామని, రెండు స్పెషల్ టీమ్స్ దర్యాప్తు చేపడుతున్నట్లు తెలిపారు.

# 'అది ఫ్రిజ్, వాషింగ్ మెషీన్ కాదు.. యుద్ధ విమానం'

**న్యూఢిల్లీ:** ఇటీవల అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఎఫ్–35 ఫైటర్ జెట్ విమానాలను భారత్ కు అమ్మడానికి హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే. ప్రధాని నరేంద్ర మోదీ అమెరికా పర్యటనలో అధునాతన ఐదో తరం ఎఫ్ 35 జెట్ విమానాలను భారత్ కు విక్రయించడానికి ట్రంప్ హామీ ఇచ్చారు. అయితే ఈ ఒక్కో ఫైటర్ జెట్ విమానం విలువ 80 మిలియన్ డాలర్లు( సుమారు రూ. 680 కోట్లు) ఉంటుంది.

**ఇలా వెళ్లి అలా తెచ్చుకునే వస్తువు కాదు..**

అయితే దీనిపై భారత ఎయిర్ ఫోర్స్ చీఫ్ ఏపీ సింగ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఇండియా టుడే కాంక్లేవ్ లో ఏపీ సింగ్ మాట్లాడుతూ.. ఈ జెట్ ఫైటర్స్ ను పూర్తిగా అధ్యయనం చేయాల్సిన అవసరం ఉందన్నారు. అది ఏమీ మార్కెట్ కు ఇలా వెళ్లి అలా తెచ్చుకునే వాషింగ్ మిషీన్, ఫ్రిడ్జ్ లాంటి కాదని వ్యాఖ్యానించారు. ప్రస్తుతం భారత్ కు అధునాతన యుద్ధ విమానాల ఆవశ్యకత ఉందంటూనే, మనం వాటిని కొనుగోలు చేసే క్రమంలో టెక్నాలజీని అన్ని విధాలు పరిక్షించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఇక్కడ ఒక జెట్ ఫైటర్ ను కొనుగోలు చేస్తున్నామంటే దాని



సామర్థ్యంతో పాటు దాని ఖరీదును కూడా బేరీజు వేసుకోవాలన్నారు. ఆ జుట్ ఫైటర్స్ ను కొనుగోలు చేయడానికి ఇంకా తమకే అమెరికా నుంచి ఆపర్ ఏమీ రాలేదని, వచ్చినప్పుడు దానిపై సమ గ్రంగా పరిశీలన చేసిన నిర్ణయం తీసుకుంటామన్నారు

**మన దేశం నుంచి 2035లోనే..**

ప్రస్తుతం చైనా ఆరో జనరేషన్ యుద్ధ విమానాలను వాడటానికి సిద్ధమైన క్రమంలో మనం ఇంకా ఐదో జనరేషన్ ప్రోగ్రామ్ లో ఉన్నామన్నారు. మన దేశ ఐదవ తరం ఫైటర్ జెట్ ప్రోగ్రామ్? లో భాగంగా అడ్వాన్స్‌డ్ ఇండియా కాంబేట్ ఎయిర్ క్రాఫ్ట్(ఏఎంసీఏ) ఇంకా అభివృద్ధి దశలోనే ఉందని, మన దేశం నుంచి అధునాతన యుద్ధ విమానం 2035లో అందుబాటులోకి రావచ్చని పేర్కొన్నారు. అప్పటివరకూ యుద్ధ విమానాలను బయట నుంచే తెచ్చుకోక తప్పదన్నారు. ప్రస్తుత తరుణంలో చైనా ఆరో తరం ఫైటర్ జెట్ ల వాడకానికి సిద్ధం కాగా, పాకిస్తాన్ ఎఫ్ 16 ఫైటర్ జెట్ ల కోసం అమెరికా నుంచి నిధులు సమకూరుస్తున్న తరుణంలో అధునాతన సాంకేతికతను అందిపుచ్చుకోవాల్సి న అవసరం ఉందని ఏపీ సింగ్ తేల్చి చెప్పారు

# కాంగ్రెస్ నకిలీ నేతలకు బుద్ధి చెప్పాలి

గాంధీనగర్: గుజరాత్‌లో కాంగ్రెస్ నేతలపై ఆగ్రహం వ్యక్తం చేశారు పార్టీ అగ్రనాయకులు రాహుల్ గాంధీ. గుజరాత్‌లో కొందరు కాంగ్రెస్ నేతలు బీజేపీకి బీ–టీమ్‌గా వ్యవహరిస్తున్నారని సంచలన వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ నకిలీ నేతలకు బుద్ధి చెప్పాలని ఘాటు వ్యాఖ్యలు చేశారు. లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు, ఎంపీ రాహుల్ గాంధీ గుజరాత్ పర్యటనలో ఉన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నేతలతో రాహుల్ సమావేశమయ్యారు. ఈ క్రమంలో సొంత పార్టీ నేతల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సమావేశంలో రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. గుజరాత్‌లో సగం మంది కాంగ్రెస్ నేతలు బీజేపీతో చేతులు కలిపారు. బీజేపీకి అనుకూలంగా పనిచేస్తున్నారు. బీజేపీకి బీటీమ్‌గా ఉన్న వారిని బయటకు పంపుతాం. బీజేపీకి అనుకూలంగా ఉన్న ఎవ్వరినీ వదిలిపెట్టేది లేదు. కాంగ్రెస్ పార్టీలో నేతలకు కొదవలేదు. తెలంగాణలో కాంగ్రెస్‌కు 22 శాతం ఓట్లు పెరిగాయి.. అసాధ్యం అనుకున్న చోట వారు సాధించి చూపించారు. గుజరాత్‌లో కూడా కాంగ్రెస్‌కు 40 శాతం ఓటు బ్యాంక్ ఉన్నది.. కానీ అందుకు భిన్నంగా పనిచేస్తూ పార్టీ ప్రతిష్టను రోజురోజుకూ దిగజార్చే ప్రయత్నం చేస్తున్నారు. ఇది సరైన పద్ధతి కాదు.. అందరూ పార్టీ లైన్‌లో ఉండి పనిచేయాల్సింది.. గీత దాటిన వారిపై వేటు వేయడానికి ఎంతో సమయం పట్టదు.. ఇప్పటికైనా



మించిపోయిందేమీ లేదు. వైఖరి మార్చుకొని పార్టీ కోసం పనిచేయాలి. పీసీసీ నుంచి కింది స్థాయి కార్యకర్త వరకు అందరూ పనిచేయాలని పిలుపునిచ్చారు. అలాగే, గత 30 ఏళ్లుగా గుజరాత్‌లో కాంగ్రెస్ అధికారంలో లేదు. నేను ఇక్కడికి వచ్చిన ప్రతీసారీ 2007, 2012, 2017, 2022, 2027 అసెంబ్లీ ఎన్నికల గురించి చర్చలు జరుగుతాయి. కానీ ప్రశ్న ఎన్నికల గురించి కాదు. మన బాధ్యతలను నెరవేర్చే వరకు గుజరాత్ ప్రజలు మనల్ని ఎన్నికల్లో గెలిపించరు. ప్రజల పట్ల మనం బాధ్యతతో ఉన్న రోజున వారే మనకు అధికారం ఇస్తారు అని కీలక వ్యాఖ్యలు చేశారు.

## పాక్, ఆఫ్ఘన్‌లకు అమెరికా వెళ్లడం కష్టమే

**న్యూఢిల్లీ :** అగ్రరాజ్యం అమెరికా అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన డొనాల్డ్ ట్రంప్‌దుందుడుకు నిర్ణయాలతో అందరినీ భయపెడుతున్నారు. ఇప్పటికే నెల రోజుల పాలనలో అనేక సంచలన నిర్ణయాలు తీసుకున్నారు. వీటిలో కొన్నింటిని అక్కడి కోర్టులు నిలిపివేశాయి. అయినా ట్రంప్ మాత్రం దూకుడు తగ్గించడం లేదు. తాజాగా ట్రావెల్ బ్యాన్‌పైదృష్టి పెట్టారు.డొనాల్డ్ ట్రంప్ రెండవసారి అమెరికా అధ్యక్షుడిగా జనవరి 20, 2025న ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత, ఆయన వలస విధానాల్లో కఠిన చర్యలు తీసుకుంటున్నారు. ట్రంప్ తాజాగా పాకిస్తాన్ మరియు ఆఫ్ఘనిస్తాన్ నుండి వచ్చే వ్యక్తులపై ట్రావెల్ బ్యాన్ విధించే అవకాశాన్ని పరిశీలిస్తోంది. ఈ బ్యాన్ వచ్చే వారం (అంటే మార్చి 10–16, 2025 మధ్య) అమలులోకి రావచ్చని సూచనలు ఉన్నాయి. ఈ నిషేధం దేశాల భద్రత, వీసా స్క్రీనింగ్ప్రక్రియలోని లోపాల ఆధారంగా రూపొందించబడుతోంది. జనవరి 20న ట్రంప్ జారీ చేసిన ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ ప్రకారం, స్టేట్, జస్టిస్, హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ మరియు నేషనల్ ఇంటెలిజెన్స్ విభాగాలు మార్చి 12 నాటికి ట్రావెల్ నిషేధం విధించాల్సిన దేశాల జాబితాను సమర్పించాలని ఆదేశించింది.2017లో ట్రంప్ ఏడు ముస్లిం ఆధిపత్య దేశాలపై విధించిన ట్రావెల్ బ్యాన్‌ను గుర్తు చేస్తూ, ఈ కొత్త బ్యాన్ కూడా ఇలాంటి ఉద్దేశంతోనే ఉండవచ్చు. ఆ బ్యాన్‌ను జో బైడెన్(ఏనీ ఃతిటవని)2021లో రద్దు చేశారు, కానీ ట్రంప్ తిరిగి అధికారంలోకి వచ్చిన తర్వాత దీన్ని పునరుద్ధరించే ప్రయత్నం చేస్తున్నారు. ఆఫ్ఘనిస్తాన్‌లో 20 ఏళ్ల యుద్ధంలో అమెరికాకు సహకరించిన లక్షలాది మంది ఆఫ్ఘన్‌లు రిఫ్యూజీ లేదా స్పెషల్ ఇమ్మిగ్రంట్ వీసాల (ాఎం) కింద అమెరికాలో స్థిరపడేందుకు ఎదురుచూస్తున్నారు. ఈ బ్యాన్ వారిని తీవ్రంగా ప్రభావితం చేయవచ్చు.ఆఫ్ఘనిస్తాన్పూర్తి ట్రావెల్ బ్యాన్ జాబితాలో చేరుతుందని తెలుస్తోంది. సుమారు 2,00,000 మంది ఆఫ్ఘన్‌లు రిఫ్యూజీ లేదా ాఎం దరఖాస్తులతో ఆఫ్ఘనిస్తాన్ మరియు ఇతర 90 దేశాల్లో చిక్కుకున్నారు. వీరిలో 20,000 మంది పాకిస్తాన్(లో ఉన్నారు. పాకిస్తాన్ కూడా ఈ జాబితాలో చేరే అవకాశం ఉంది. ఇది జరిగితే, పాకిస్తానీ పౌరులు అమెరికాకు ప్రయాణించలేరు. ఇందులో విద్యార్థులు, ఉద్యోగులు, ఇతర వీసాదారులు కూడా ఉంటారు. ఈ బ్యాన్ ఇంకా అధికారికంగా ప్రకటించబడలేదు. కానీ ఇది త్వరలో అమలులోకి వస్తుందని విశ్వసనీయ వనరులు సూచిస్తున్నాయి.ప్రస్తుతానికి భారత్‌పై ఈ బ్యాన్ ప్రభావం ఉండదు, ఎందుకంటే ఈ చర్చలో భారత్ పేరు ఎక్కడా ప్రస్తావించబడలేదు. అయితే, భారతీయ విద్యార్థులు లేదా ఊ–1ః వీసాదారులు ఈ సమస్యను గమనిస్తున్నారు, ఎందుకంటే ట్రంప్ విధానాలు వలసలపై మొత్తం ప్రభావం చూపవచ్చు. పాకిస్తాన్ మరియు ఆఫ్ఘనిస్తాన్‌పై అమెరికా ట్రావెల్ బ్యాన్ విధించే అవకాశం బలంగా ఉంది. ఇది భద్రతా కారణాలు మరియు ట్రంప్ యొక్క వలస వ్యతిరేక విధానాల ఆధారంగా జరుగుతుంది. ఇది ఆ దేశాల పౌరులను, ముఖ్యంగా ఆఫ్ఘన్ రిఫ్యూజీలను తీవ్రంగా ప్రభావితం చేయవచ్చు.

## చెస్ స్టార్ టు స్పేస్ సైంటిస్ట్.. మోదీ ఎక్స్ అకౌంట్‌లో వుమెన్ అచీవర్స్



న్యూఢిల్లీ: అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ప్రధాని మోదీ సోషల్ మీడియా ఎక్స్ అకౌంట్‌ను మహిళలు ఆపరేట్ చేస్తున్నారు. వుమెన్ అచీవర్స్ ఆ అకౌంట్‌లో పోస్టు చేస్తున్నారు. ఇండియన్ చెస్ గ్రాండ్‌మాస్టర్ ఆర్ వైశాలి, సైంటిస్టులు ఎలీనా మిశ్రా, శిల్పీ సోనీలు .. ప్రధాని మోదీ అకౌంట్ నుంచి ట్వీట్స్ చేశారు. ప్రధాని ఎక్స్ అకౌంట్‌లో పోస్టు చేయడం థ్రిల్‌గా ఉందని ఆ వుమెన్ అచీవర్స్ పేర్కొన్నారు. వనక్కం.. నేను వైశాలి.. ప్రధాని మోదీ సోషల్ మీడియా అకౌంట్‌ను ఆపరేట్ చేస్తున్నట్లు చెస్ క్రీడాకారిణి తెలిపారు. దేశం తరపున ఎన్నో టోర్నీలు ఆడానని, దాని పట్ల గర్వంగా ఉందన్నారు. ఆరేళ్ల ప్రాయం నుంచి చెస్ ఆడుతున్నట్లు చెప్పింది. లెర్నింగ్, థ్రిల్లింగ్, రివార్డింగ్ జర్నీలా ఉందని పేర్కొన్నది. యువ అమ్మాయిలకు ఆమె సందేశం ఇచ్చారు. ఎన్ని అవరోధాలు వచ్చినా.. కలలను వీడవద్దు అన్నారు. స్పేస్ టెక్నాలజీ, న్యూక్లియర్ టెక్నాలజీలనూ మహిళలు రాణిస్తున్నారు. భారతీయ యువ శాస్త్రవేత్తలు ఎలీనా మిశ్రా, శిల్పీ సోనీలు మోదీ అకౌంట్ నుంచి పోస్టు చేశారు. న్యూక్లియర్ సైంటిస్టు ఎలీనా, స్పేస్ సైంటిస్టు సోనీ కూడా వుమెన్స్ డే సందర్భంగా పోస్టు చేశారు. శాస్త్ర, సాంకేతిక రంగాలకు ఇండియా కేంద్రంగా నిలుస్తుందన్నారు. సైన్స్ రంగంలోకి మరింత మంది మహిళలు రావాలని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు

## మహిళలకు ప్రతీ నెల రూ. 2,500!



**ఢిల్లీ:** మహిళా దినోత్సవం రోజున బీజేపీ నేతృత్వంలోని ఢిల్లీ ప్రభుత్వం ఆ రాష్ట్ర మహిళలకు తీపి కబురు అందించింది. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు మహిళలకు ఉచితంగా నెలకు రూ. 2,500 చొప్పున అందిస్తామని ఢిల్లీ సర్కార్ స్పష్టం చేసింది. 'మహిళా సమృద్ధి యోజనా' పథకంలో భాగంగా ఈ హామీని అమలు చేయాలని ఢిల్లీ క్యాబినెట్ నిర్ణయం తీసుకుంది. ముఖ్యమంత్రి రేఖా గుప్తా ఆధ్వర్యంలో జరిగిన ఈ క్యాబినెట్ భేటీలో మహిళలకు రూ. 2500 స్కీమ్‌కు ఆమోద ముద్ర పడింది. దీనిపై సీఎం రేఖా గుప్తా మాట్లాడుతూ.. ' ఈరోజు మహిళల దినోత్సవం. మన క్యాబినెట్ సమావేశం కూడా అందుకే ఈరోజున పెట్టాం. మహిళా సమృద్ధి యోజనా పథకానికి క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ఈ హామీని ఢిల్లీ ఎన్నికల ప్రచారంలో ప్రజలకు ఇచ్చాం. దాన్ని ఇప్పుడు అమలు చేయబోతున్నాం' అని ఆమె తెలిపారు. ఈ స్కీమ్ కోసం రూ. 5,100 కోట్ల బడ్జెట్ ను కేటాయించినట్లు సీఎం రేఖా గుప్తా తెలిపారు. ఇందుకోసం ఒక కమిటీని తన నేతృత్వంలోనే ఏర్పాటు చేసి మరీ పథకాన్ని అమలు చేయడానికి శ్రీకారం చుట్టామన్నారు. ఇందుకోసం ఒక వెబ్ పోర్టల్ ను త్వరలోనే ఏర్పాటు చేస్తామని, ఈ పథకం కోసం రిజిస్ట్రేషన్లు అతి త్వరలోనే ప్రారంభమవుతాయన్నారు రేఖా గుప్తా. మహిళా సమృద్ధి యోజనా పథకానికి ఆమోద ముద్ర పడింది. ఇందుకోసం పోర్టల్ త్వరలోనే మీ ముందుకు తీసుకొస్తాం. ఇక్కడ నుంచి అర్హులైన మహిళలు దరఖాస్తు చేసుకోవచ్చు. దరఖాస్తుకు సంబంధించిన వివరాలను పోర్టల్ పొందుపరుస్తాం. దీనికి ముగ్గురు మంత్రుల కమిటీ ఉంది. కపిల్ శర్మ, అశిష్ సూద్, పర్వేష్ వర్మలతో కూడిన కమిటీని ఏర్పాటు చేశాం. ఈ సందర్భంగా అందరికీ కృతజ్ఞతలు తెలుపుతున్నాను' అని మంత్రి మన్ జిందర్ సింగ్ సిర్సా పేర్కొన్నారు.

స్వర్ణసాగరం
జాతీయ తెలుగు దినపత్రిక



# మహిళాభివృద్ధితోనే సమాజాభివృద్ధి

-మొదటిపేజీ తరువాయి

రిజర్వేషన్లు కల్పించడం వరకు మహిళాభ్యుదయ కార్యక్రమాలు ఎన్నో చేసి ఫలితాలను సాధించామని ముఖ్యమంత్రి చంద్రబాబు గుర్తుచేశారు. తాజాగా 2025-26 వార్షిక బడ్జెట్‌లో మహిళా శిశు సంక్షేమం కోసం ఎన్నడూ లేని విధంగా రూ.4,332 కోట్లు కేటాయించడం ద్వారా వారి సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని ఉద్ఘాటించారు. అలాగే 'దీపం 2' స్కీమ్ కింద 90.1 లక్షల మంది మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్లు అందించామని వివరించారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు, అంగన్‌వాడీ సెంటర్ల బలోపేతం లాంటి చర్యలతో పేద మహిళల అభ్యున్నతికి చిత్తశుద్ధితో పనిచేస్తున్నామని అన్నారు. మహిళాభివృద్ధితోనే సమాజాభివృద్ధి అని బలంగా నమ్మి పనిచేస్తున్నామని తెలిపారు. మహిళల భద్రత, గౌరవం, సాధికారతకు కట్టుబడి ఉన్నామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

కుటుంబంలో ఎంత మంది పిల్లలు చదువుతుంటే అంతమందికీ తల్లికి వందనం పథకం కింద ఏడాదికి రూ. 15 వేలు ఆర్థిక సహాయం అందజేస్తామని ముఖ్యమంత్రి ఎన్.చంద్రబాబు నాయుడు వెల్లడించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ప్రకాశం జిల్లా మార్కాపురంలో సీఎం చంద్రబాబు శనివారం మహిళలతో ముఖాముఖిగా మాట్లాడారు. మహిళలు పారిశ్రామికంగా ఎదిగేందుకు ప్రోత్సహిస్తాం. వారు వ్యాపారంలో రాణించేలా 24 సంస్థలతో ఒప్పందం చేసుకున్నట్లు వెల్లడించారు. ప్రపంచాన్ని మెప్పించే శక్తి మహిళలకు ఉంది. సెర్ప్, మెప్మా, ఎంఎస్ఎంఈ విభాగంలో అవకాశాలు, స్వయంఉపాధి, ఆర్థిక వెసులుబాటు కల్పించి లక్ష మంది మహిళా ఎంట్రప్రెన్యూర్‌లను తీర్చిద్దే తీర్చిదిద్దేందుకు నడుం బిగించింది. మెప్మాలో 30 వేల మంది, 10 వేల మంది మహిళలను రాపిడో, 4 వేల మంది స్వయం ఉపాధి పథకాల్లో, 4 వేల మందిని కేంద్ర ప్రాయోజిత పథకాల్లో, 4 వేల మందిని పర్యాటక అనుబంధ రంగాల్లో, 4 వేల మంది తప్తి హెూటల్స్ స్థాపన, 2 వేల మంది స్మార్ట్ స్ట్రీట్స్ వెండింగ్ జోన్‌లో, మరో 2 వేల మందికి టిడ్కో జీవనాధారం కేంద్రాలను ఏర్పాటు చేస్తారు. వ్యవసాయాధిరిత, మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్స్, సర్వీస్ సెక్టార్, వ్యాపారాల్లో మహిళలకు జీవనోపాధి కల్పించేందుకు ప్రభుత్వం తీకపప్రణాళిక సిద్ధం చేసింది. ఎంఎస్ఎంఈ రంగంలో 10 వేల మందికి జీవనోపాధి కల్పించేందుకు 2025%-%26 సంవత్సరానికి యాక్షన్ ప్లాన్‌ను విడుదల చేసింది. మహిళలు, పిల్లల భద్రతే లక్ష్యంగా శక్తి టీమ్స్‌ను ముఖ్యమంత్రి ప్రారంభించారు. ఈ శక్తి టీమ్స్ బహిరంగ ప్రదేశాల్లో మహిళలు, పిల్లలపై వేధింపులు అరికట్టడం, నేరాలను నిరోధించడం, తక్షణ సాయం అందించి వారికి రక్షణ కవచంగా నిలిచేలా పని చేస్తారు. చేనేత రథాలను ముఖ్యమంత్రి ప్రారంభించారు. వీటి ద్వారా చేనేత చేనేత ఉత్పత్తులకు మార్కెటింగ్ కల్పించేందుకు నిర్ణయం తీసుకుంది.




ప్రతి జిల్లాకు ఒక్కో వ్యానును రూ.60లక్షలు ఖరీదుదో అందిస్తుంది. దాని ద్వారా చేనేత ఉత్పత్తుల విక్రయం మరింత సులభం అవుతుంది. ఈ సందర్భంగా ఒక్కో చేనేత మహిళకు 36 చీరలు నేసే నూలును ఉచితంగా పంపిణీ చేశారు.

1.50 లక్షల మంది మహిళలకు ఉచితంగా కుట్టుమిషన్లు పంపిణీ కార్యక్రమాన్ని సీఎం ప్రారంభించారు. మహిళలకు ఉచితంగా కుట్టు శిక్షణ, మిషన్లు పంపిణీ చేయనున్నారు. 'మహిళలకు మహిళల కోసం మహిళల చేత' కార్యక్రమంలో భాగంగా ఎన్డీసీ వేదికగా వావ్ జీని యాప్‌ని ఉపయోగించుకుని లక్షకు పైగా డ్వాక్రా ఉత్పత్తులు రికార్డు స్థాయిలో రూ.5.13 కోట్లకు రికార్డు స్థాయిలో విక్రయించారు. ఇందుకు సాధించిన గిన్నిస్ రికార్డుని ముఖ్యమంత్రికి అందజేశారు. 7,471 మంది పట్టణ పేద మహిళలకు 645.52 కోట్ల బ్యాంకు రుణాలను పంపిణీ చేశారు. ఒక్కో మహిళకు సుమారు రూ.50 వేల నుంచి రూ.2 లక్షల దాకా రుణం అందుతుంది. 1.43 లక్షల మంది గ్రామీణ మహిళలకు బ్యాంక్ లింకేజ్ ద్వారా ఉత్పాదక రుణాల పథకం కింద రూ.1,826.43 కోట్లు, స్త్రీ నిధి సంస్థ కింద రూ.1,000 కోట్లు మంజూరుకు సంబంధించి లబ్ధిదారులకు చెక్కులను అందించారు. ఎంఎస్ స్వామినాథన్ రీసెర్చ్ ఫౌండేషన్ ద్వారా ఒప్పందం కుదుర్చుకుంది. దీని ద్వారా వ్యవసాయాధారిత ఉత్పత్తులకు వ్యాల్యూ చైన్ అందించనుంది. అదే విధంగా డ్వాక్రా సంఘాలకు సంబంధించిన సేంద్రీయ ఉత్పత్తులను కొనుగోలు చేసేందుకు సెంటర్ ఫర్ కలెక్టివ్ డవలప్మెంట్‌తో ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుంది. సర్వీస్ ప్రొవైడర్ల జీవనోపాధి అవకాశాలను పెంపొందించడానికి హెూమ్ ట్రయాంగిల్‌తో అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. దీనిద్వారా రాష్ట్రవ్యాప్తంగా 18,515 సర్వీస్ ప్రొవైడర్లకు ప్రయోజనం చేకూరుతుంది. నెలకు రూ.15,000 నుంచి రూ.35,000 నికర ఆదాయం రానుంది. సర్వీస్ ప్రొవైడర్లలో ఎలక్ట్రీషియన్లు, ప్లంబర్లు, కార్పెంటర్లు, బ్యూటీషియన్లు, గహెూపకరణ మరమ్మతులు వంటి వాటిల్లో శిక్షణ కల్పిస్తారు. రాపిడోతో కుదుర్చుకున్న ఒప్పందంతో ఆన్‌బోర్డింగ్ ఛార్జీలు, నెలవారీ చార్జీలను మూడు నెలల పాటు మాఫీ చేస్తుంది. దీని ద్వారా ర్యాపిడీలో ఉన్న మహిళలకు సుమారు రూ.30 వేల వరకు లబ్ధిపొందుతారు. ఇందుకోసం రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం 1,000 ఎలక్ట్రిక్ వాహనాను మహిళా రైడర్లకు అందించారు. ఇందులో 760 ఈ%-%బైక్‌లు, 240 ఈ%-%ఆటోలు ఉన్నాయి. రాష్ట్రంలోని 55,607 మంది అంగన్వాడీ వర్కర్లకు, 48,909 మంది హెల్పర్లకు మేలు చేకూర్చేలా మహిళా దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి గ్రాట్యూటీ అమలును ప్రకటించారు. దీని ద్వారా ఒక్కో అండన్వాడీ వర్కర్ రూ.1.79 లక్షల నుంచి రూ.2.32 లక్షల వరకు, హెల్పర్లకు రూ.1.09 లక్షల నుంచి రూ.1.41 లక్షల వరకు లబ్ధికలుగుతుంది. దీని అమలుకు ప్రభుత్వంపై ఏటా రూ.17.73 కోట్ల భారం పడుతుంది. ఆశా వర్కర్లు ఎప్పటి నుంచో కోరుతున్న గ్రాట్యూటీని సీఎం ఈ సందర్భంగా అమలు చేశారు. 2024 జూన్ నుంచి ఇప్పటి వరకు రిటైర్డ్ అయిన, మరణించిన ఆశా వర్కర్లకు గ్రాట్యూటీ అమలవుతుంది. గతేడాది జూన్ నుంచి అమలు చేసే గ్రాట్యూటీకి గాను రూ.1.90 కోట్లను ప్రభుత్వం విడుదల చేసినట్లు తెలిపారు.

# ఎమ్మెల్సీగా ఎవరెవరో!

-మొదటిపేజీ తరువాయి

చెందిన వెంకన్న తనకు ఎమ్మెల్సీ ఇస్తే దాని ప్రభావం తమ సామాజికవర్గం ఎక్కువగా ఉన్న ఉత్తరాంధ్రతో పాటు రాజధాని ప్రాంతంలోని ఉమ్మడి కృష్ణా జిల్లాలోనూ ఉంటుందని పార్టీ పెద్దలకు చెబుతున్నారు. బీదా, జంగా యాదవ సామాజికవర్గం కోటాలో పోటీ పడుతున్నారు. ప్రస్తుతం కేబినెట్‌లో ఈ సామాజికవర్గం నుంచి(టీడీపీ) పార్థసారథి ఉండగా, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడిగా పల్లా శ్రీనివాసరావు ఉన్నారు. ఎస్సీ కోటాలో మాదిగ సామాజికవర్గం నుంచి కేఎస్ జవహర్, మాల సామాజికవర్గం నుంచి పరసా రత్నం, పీతల సుజాత రేసులో ఉన్నారు.పీతల సుజాతకు రాష్ట్ర వినియోగదారుల రక్షణ మండలి చైర్‌పర్సన్ పదవిని కట్టబెట్టారు. అయితే ఇలాంటి పోస్టు ఏదీ లేకపోవడంతో ప్రస్తుతం ఆమెకు ఏ పదవీ లేనట్టే.

వీరితో పాటు లోకేశ్ టీమ్‌గా ప్రచారంలో ఉన్న మంతెన సత్యనారాయణ రాజు, కావలి గ్రీష్మ, మద్దిపట్ల సూర్యప్రకాశ్, బీవీ వెంకటరాముడు ఎమ్మెల్సీ పదవిని ఆశిస్తున్నారు. అయితే ప్రస్తుతానికి వీరికి అవకాశం ఉండకపోవచ్చని సమాచారం. ఇక గొట్టిపాటి రామకృష్ణప్రసాద్, రెడ్డి సుబ్రమణ్యం, నాగుల్ మీరా వంటివారు రేసులో ఉన్నారు. మైనారిటీ కోటాలో విశాఖకు చెందిన ఎండీ నజీర్ తన పేరు పరిశీలించాలని కోరుతున్నారు.

**ఉన్నవి నాలుగే... 2027 వరకు ఆగండి**

ఎమ్మెల్సీ ఆశావహులు భారీగా ఉన్నా ప్రస్తుతానికి కేవలం 4 స్థానాలే ఉన్నాయి. దీంతో అందరికీ న్యాయం చేయడం సాధ్యం కాదని, 2027 వరకు వేచి ఉండాలని పార్టీ అధిష్ఠానం నచ్చచెబుతోంది. 2027 నాటికి 23 ఎమ్మెల్సీ స్థానాలు ఖాళీ అవుతాయి. వీటిలో ఎమ్మెల్యే కోటాలో 7, స్థానిక సంస్థ కోటాలో 11 ఉండగా.. గవర్నర్ కోటాలో 5 స్థానాలు ఖాళీ కానున్నాయి. ఇందులో ఒకటి టీడీపీ, మరొకటి జనసేనది కాగా మిగిలిన సీట్లు వైసీపీవి.




గవర్నర్ కోటాలో మొత్తం 8 ఎమ్మెల్సీ స్థానాలు ఉండగా ఇవన్నీ వైసీపీ ఖాతాలో ఉన్నాయి. వీరిలో కత్తి పద్మశ్రీ ఇప్పటికే రాజీనామా చేశారు. ఈ స్థానానికి 2029 వరకు గడువు ఉంది. 2026 జూలై నాటికి రెండు, 2027 జూన్‌లో మరో మూడు గవర్నర్ కోటా ఎమ్మెల్సీ సీట్లు ఖాళీ అవుతాయి. 2027 నాటికి ఎక్కువ సంఖ్యలో ఎమ్మెల్సీ సీట్లు అందుబాటులోకి వస్తున్న నేపథ్యంలో వీలైనంత ఎక్కువ మందికి న్యాయం చేసే అవకాశం ఉందని పార్టీ అధిష్ఠానం చెబుతోంది. ప్రస్తుతానికి సీనియర్లయిన బీసీ, ఎస్సీలకు ప్రాధాన్యం ఇచ్చి, 2027 నాటికి లోకేశ్ టీమ్‌కి అవకాశం ఇవ్వాలని పార్టీ పెద్దల యోచనగా ఉంది. ఏదేమైనా సోమవారంతో నామినేషన్లకు గడువు ముగియనుండటంతో ఎమ్మెల్సీ ఆశావహుల ఉత్కంఠకు ఆదివారం నాటితో తెరపడే అవకాశం ఉంది.

## నిరుపయోగంగా మారిన బీఆర్‌టిఎస్ కారిడార్

**విజయవాడ :** వందల కోట్ల వ్యయంతో ఆర్భాటంగా చేపట్టిన బెజవాడ బీఆర్‌టిఎస్ ప్రాజెక్టు ఎందుకు పనికి రాకుండా పోయింది. దాదాపు రూ.150కోట్ల రుపాయల అప్పు, దాని మీద వడ్డీలు తప్ప ఇన్నేళ్లలో ప్రాజెక్టు సాధించిందేమి లేదు. ప్రస్తుతం ప్రజా ప్రతినిధుల అనుచరులు ఫుడ్ కోర్టులు నడుపుకోడానికి మాత్రం పనికొస్తోంది.బెజవాడలో బీఆర్‌టీఎస్... పెరుగుతున్న పట్టణీకరణకు అనుగుణంగా యూపీఏ ప్రభుత్వ హయంలో విజయవాడ, విశాఖ నగరాలకు 2008లో ఈ ప్రాజెక్టును మంజూరు చేశారు. 17ఏళ్లు గడిచినా ఇది పట్టాలెక్కలేదు. ఆ పేరుతో వందల కోట్ల రుపాయలు ఖర్చు చేశారు. మరోవైపు బెజవాడలో బీఆర్‌టిఎస్ పేరుతో నిర్మించిన రోడ్డు మాత్రం ప్రజాప్రతినిధులు వ్యాపారాలు చేసుకోడానికి అడ్డాగా మారింది.ఫుడ్ కోర్టుల పేరుతో స్టాళ్లను ఏర్పాటు చేసి సొమ్ము చేసుకోవడంలో స్థానిక నేతలు సక్సెస్ అయ్యారు.బెజవాడలో బీఆర్‌టీఎస్ ప్రాజెక్టు 2008లో ఊపిరి పోసుకుంది. అప్పటికే హైదరాబాద్ నగరానికి మెట్రో మంజూరైంది. హైదరాబాద్‌తో పాటు ఏపీలో నగరాలను కూడా అభివృద్ధి చేసే లక్ష్యంతో ఈ ప్రాజెక్టును తెరపైకి తెచ్చారు. నగరంలో ప్రత్యేక కారిడార్‌లను ఏర్పాటు చేసి లో ఫ్లోర్ బస్సుల్ని ఆ కారిడార్లలో నడపాలని ప్రణాళిక రచించారు. సత్యనారాయణ పురం పాత రైల్వే ట్రాక్ మార్గంలో కొత్త రోడ్డు నిర్మాణం చేపట్టారు. దానికి బీఆర్‌టిఎస్ రోడ్డుగా నామకరణం చేశారుఆ తర్వాత విజయవాడ గ్రీన్ కారిడార్‌లో బస్సులు నడపడానికి నాలుగైదు సార్లు ట్రయల్స్ కూడా నిర్వహించారు. బందరు రోడ్డు మీదుగా బీఆర్‌టీఎస్ రోడ్డులోకి బస్సుల్ని నడపాలని హంగామా చేశారు. 2010 జూన్ నాటికి 27కోట్ల రుపాయలతో రోడ్డు నిర్మాణంతో పాటు ఎలివేటెడ్ కారిడార్‌ను కూడా నిర్మించారు. దానిని అప్పటి పట్టణాభివృద్ధి శాఖ మంత్రి జైపాల్ రెడ్డి ప్రారంభించారు. అంతటితో బీఆర్‌టిఎస్ కథ ముగిసిపోయింది. ఆ బస్సులు రాలేదు, బీఆర్‌టిఎస్ పట్టాలు ఎక్కలేదు.23 ఏళ్ల క్రితం నగరం మధ్యలో బందరు రైల్వే ట్రాక్‌ను తొలగించిన తర్వాత ఆ స్థలాన్ని కార్పొరేషన్‌కు స్వాధీనం చేశారు.అందులోనే బీఆర్‌టిఎస్ ప్రాజెక్టు కోసం కారిడార్‌ను నిర్మించారు. మొత్తం స్థలాన్ని ఆరు లేన్లుగా విభజించి రెండు వైపులా వాహనాల రాకపోకలు సాగేలా, మధ్య 40అడుగుల రోడ్డులో బీఆర్‌టిఎస్ బస్సులు నడిపేలా రోడ్డును డిజైన్ చేశారు. అందులోనే బస్ షెల్టర్లను కూడా నిర్మించారు. ఇది జరిగి 15ఏళ్లైనా ఆ మార్గంలో బస్సుల రాకపోకలు మొదలు కాలేదుఅదే సమయంలో రాష్ట్ర విభజన తర్వాత బీఆర్‌టిఎస్ రోడ్డు నగరంలో కీలక మార్గంగా మారింది. విజయవాడలో కూడా ట్రాఫిక్ గణనీయంగా పెరిగింది. హైదరాబాద్ నుంచి ఏలూరు వైపు ప్రయాణించే కార్లు, ఇతర వాహనాలతో పాటు నగరంలో తిరిగే వాహనాల రాకపోకలతో రద్దీగా మారింది. ఈ క్రమంలో రైల్వే పరిధిలోకి మిగిలిన భూములు ఆక్రమణలకు గురయ్యాయి. సాధారణ వాహనాల రాకపోకల కోసం కేటాయించిన రోడ్లు ఇరుకుగా మారిపోయాయి.విస్తీర్ణం తగ్గడం, వాహనాల సంఖ్య పెరగడంతో బీఆర్‌టిఎస్ కారిడార్‌లో ఉన్న నాలుగు జంక్షన్లలో నిత్యం ట్రాఫిక్ సమస్య ఏర్పడుతోంది. సీతన్నపేట గేటు, సత్యనారాయణ పురం, ఫుడ్ జంక్షన్, మధురానగర్ కూడళ్లలో వాహనాలు బారులు తీరుతున్నాయి. అదే సమయంలో రోడ్డు 120 అడుగులకు పైగా వెడల్పు ఉన్నా అందులో వాహనాల వినియోగానికి సగం కూడా అందుబాటులో లేదు. మిగిలిన దానిని బీఆర్‌టిఎస్ కారిడార్‌గా ఉంచేశారు.

## మహిళలపై అలా ప్రవర్తిస్తే కఠిన చర్యలు..

-మొదటిపేజీ తరువాయి

ప్రతి విభాగంలో మహిళామణులు తమ బాధ్యతను దిగ్విజయంగా పోషిస్తున్నారని కొనియాడారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శక్తి స్వరూపిణి అయిన ప్రతి స్త్రీమూర్తికీ మనస్ఫూర్తిగా శుభాకాంక్షలు తెలిపారు. ఏపీలో కూటమి ప్రభుత్వం మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించేదుకు అవసరమైన అండదండలు అందిస్తుందని అన్నారు. ఇందుకోసం ప్రత్యేక కార్యక్రమాన్ని రూపొందించి 11.5 లక్షల మందికి దాదాపుగా రూ.4 వేల కోట్ల ప్రయోజనాలు కలిగించే దిశగా అడుగులు వేస్తున్నామని తెలిపారు. నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ప్రధాన మంత్రి జన్ ధన్ యోజన, ప్రధానమంత్రి ఉజ్వల్ యోజన పథకాల ద్వారా అతివలు అధిక శాతం లబ్ధి పొందారని పవన్ కల్యాణ్ చెప్పారు.

స్త్రీ సంక్షేమానికి కృషి..

'స్త్రీ సంక్షేమం కోసం ఎప్పటికప్పుడు నూతన ఆలోచనలు చేస్తున్న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్‌లకు ధన్యవాదాలు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ కార్యక్రమాల మూలంగా మహిళలకు ఆర్థికపరమైన అంశాలపై అవగాహన మెరుగవుతోంది. అతివలు ఆర్థికంగా బలోపేతం అయితే కచ్చితంగా ప్రతి కుటుంబం తద్వారా సమాజం బహుముఖంగా సంపన్నం అవుతుంది. ఈ క్రమంలోనే వారి రక్షణ బాధ్యతలు కూడా మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్య అంశంగా తీసుకుంటుంది. సామాజిక మాధ్యమాల ద్వారా, వివిధ రూపాల్లో మహిళల గౌరవ మర్యాదలకు భంగం వాటిల్లేలా మాట్లాడే ప్రతి ఒక్కరిపైనా కఠినంగా వ్యవహరిస్తాం. మహిళల రక్షణ, సంక్షేమం మా ప్రభుత్వ బాధ్యత' అని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.

## 'యువత పోరు'తో చంద్రబాబు వైఖరిని ఎండగడదాం: వైవీ సుబ్బారెడ్డి




**గుంటూరు :** రాష్ట్రంలో పేద విద్యార్థులు, నిరుద్యోగులు తరపున కూటమి ప్రభుత్వంపై పోరుకి వైఎస్సార్‌సీపీ సిద్ధమైంది. ఈ నెల 12వ తేదీన "యువత పోరు" పేరుతో ధర్నా కార్యక్రమం నిర్వహించాలని వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పార్టీ శ్రేణులను ఆదేశించారు. ఈ నేపథ్యంలో ఇవాళ తాడేపల్లిలోని కేంద్ర కార్యాలయంలో పోస్టర్‌ను ఆవిష్కరించారు. యువత పోరు పోస్టర్‌ను లాంఛ్ చేసిన రాజ్యసభ సభ్యులు వైవీ సుబ్బారెడ్డి మీడియాతో మాట్లాడారు. యువతపై చంద్రబాబు ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం చూపుతోంది. వారికి ఇచ్చిన ఏ హామీనీ అమలు చేయటం లేదు. అందుకే 12న రాష్ట్ర వ్యాప్తంగా కలెక్టరేట్ల ఎదుట ధర్నాలు చేయాలని నిర్ణయించాం. ఫీజు రియంబర్స్మెంట్, నిరుద్యోగ భృతి ఇవ్వాలని గట్టిగా డిమాండ్ చేస్తాం. మెడికల్ కాలేజీల ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా పోరాటం చేస్తాం. రాష్ట్రంలో విద్యార్థుల పరిస్థితి అగమ్యగోచరంగా ఉంది. ఫీజు రియంబర్స్‌మెంట్ చెల్లించకపోవడం విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు. మూడు త్రైమాసికాల నుండి ఫీజులు ఇవ్వకుండా విద్యార్థులను చంద్రబాబు వేధిస్తున్నారు. ప్రభుత్వం స్పందించి నిధులు ఇచ్చేంత వరకు పోరాటం చేస్తాం. ఫీజు బకాయిలు తక్షణమే చెల్లించాలని కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ రాష్ట్రవ్యాప్త ఆందోళన చేపట్టబోతున్నాం. విద్యార్థులు, తల్లిదండ్రులతో కలిసి కలెక్టరేట్‌ల ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహించనున్నాం. ఎక్కడికక్కడే మెమోరాండం సమర్పించబోతున్నాం. ఫీజు బకాయిలతో పాటు నిరుద్యోగ సమస్య, మెడికల్ కాలేజీలకు సంబంధించిన అంశాలపైనా యువత పోరు ఉండనుంది. ?నిరుద్యోగ భృతి విషయంలో కూటమి ప్రభుత్వం(%ఖఝుఎఅ్రాతీఝుఎష్ట్రబ్ఝుఎ%) మాట తప్పింది. నిరుద్యోగ భృతి పేరుతో నెలకు రూ.3 వేలు ఇస్తామంటూ యువతను మోసం చేశారు. ఉద్యోగాల్లేక యువత అల్లలాడిపోతోంది. కూటమి స్వార్థ ప్రయోజనాల కోసం మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేసే ప్రయత్నాలు చేస్తున్నారు. పేద, మధ్యతరగతి విద్యార్థుల కోసం నాణ్యమైన వైద్యం అందించాలని జగన్ 17 మెడికల్ కాలేజీలను తెచ్చారు. ఐదు కాలేజీలను ఆల్రెడీ ప్రారంభించారు. కానీ, చంద్రబాబు ప్రయివేటు పరం చేయాలని చూస్తున్నారు. ఈ ప్రయత్నాలను అడ్డుకుందాం. విద్యార్థులు, నిరుద్యోగులకు కూటమి ప్రభుత్వం చేసిన మోసాన్ని ఎండగడుతూ ర్యాలీలు నిర్వహిద్దాం. యువత పోరును పెద్ద ఎత్తున విజయవంతం చేద్దాం" అని వైఎస్సార్‌సీశ్రేణులను ఉద్దేశించి వైవీ సుబ్బారెడ్డి పిలుపు ఇచ్చారు.

## మహిళలు రాజకీయాల్లో రాణించాలి.. కేంద్ర మంత్రి శ్రీనివాస్ వర్మ కీలక వ్యాఖ్యలు

పశ్చిమ గోదావరి: రాబోయే రోజుల్లో మహిళలు సమాజంలో, రాజకీయాల్లో అవగాహన పెంచుకుని రాణించాలని కేంద్ర సహాయ మంత్రి శ్రీనివాస్ వర్మ వ్యాఖ్యానించారు. మహిళలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. మహిళను ఆదిపరాశక్తిగా పూజించేది ఒక్క భారతదేశ సంస్కృతిలోనే అని.. భారతదేశంలో పుట్టిన ప్రతీ మహిళా అందుకు గర్వపడాలని ఉద్ఘాటించారు. చట్టసభల్లో కూడా మహిళలకు 33 శాతం రిజర్వేషన్ బిల్లు చట్టం ఆమోదించామని కేంద్ర సహాయ మంత్రి శ్రీనివాస్ వర్మ పేర్కొన్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా ఇవాళ(శనివారం) భీమవరంలో 2కే వాక్ జరిగింది. ప్రకాశం చౌక్ నుంచి అల్లూరి సీతారామరాజు విగ్రహం వరకూ వేలాది మందితో వాక్ నిర్వహించారు. 2కే వాక్‌లో జిల్లా కలెక్టర్ నాగరాణి, కేంద్ర సహాయ మంత్రి శ్రీనివాస్ వర్మ, ఏపీ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు, ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ, ఎమ్మెల్సీ గోపిమూర్తి పాల్గొన్నారు. మహిళామణులు అందరికీ రఘురామ కృష్ణంరాజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రఘురామ కృష్ణంరాజు మాట్లాడారు. ఆలయాలకు వెళ్తే దేవతలను పూజిస్తామని.. కానీ ఇంటికి వెళ్తే అందుకు భిన్నంగా కొందరు ప్రవర్తిస్తారని అన్నారు. ఇంట్లో కూడా మహిళలను దేవతల్లా చూసుకోవాలని చెప్పారు. ఈ ఒక్కరోజైనా ఇంట్లో సగం పని మహిళలతో షేర్ చేసుకోవాలని రఘురామ కృష్ణంరాజు తెలిపారు.

## అక్రమ మద్యం అమ్ముతున్న ముగ్గురు వ్యక్తులు అరెస్ట్

బంగారుపాళ్యం, స్వర్ణసాగరం, మార్చి 8

**చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాళ్యం మండల పరిధిలోని బలిజపల్లి గ్రామానికి చెందిన మొగిలప్ప కుమారుడు జి వేమన్న వయస్సు 59 ఇతను తన ఇంటి వద్ద ఆంధ్ర మద్యం బాటిల్ 30 పట్టుకొని అమ్ముతూ ఉండగా అరెస్టు చేయడమైనది.అలాగే బంగారుపాళ్యం మండల పరిధిలోని తుంబకుప్పం గ్రామానికి చెందిన లెట్ రామచంద్రారెడ్డి కుమారుడు ఎస్ మునిరత్నం రెడ్డి వయస్సు 49 సంవత్సరాలు ఇతని వద్ద యాబై ఆంధ్ర మద్యం బాట్లను పట్టుకొవడం జరిగిందని అలాగే బంగారుపాళ్యం మండల పరిధిలోని విరుపాక్షిపురం గ్రామానికి చెందిన కృష్ణయ్య కుమారుడు వి గోపి 45 సంవత్సరాలు ఇతని వద్ద 30 ఆంధ్ర మద్యం బాటిల్ పట్టుకుని పైన తెలిపినవారిని పట్టుకుని మద్యం బాటిల్లను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేయడమైనది బంగారుపాళ్యం అర్బన్ పోలీస్ స్టేషన్ సిఐ శ్రీనివాసులు తెలిపారు**

# పేటలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం





**స్వర్ణ సాగరం,సూళ్లూరుపేట మార్చి 8 :**

ప్రపంచంలోని ప్రతి ఒక్కరి జీవితంలో ఎన్నో ముఖ్య పాత్రలు పోషిస్తున్న మహిళలకి ఓ ప్రత్యేక రోజును కేటాయించారు.అదే అంతర్జాతీయ మహిళా దినోత్సవం.ఓ వ్యక్తి జీవితంలో స్త్రీ చాలా పాత్రలు పోషిస్తుంది.తల్లి మొదలు,చెల్లి, భార్య, గురువు ఇలా ఎన్నో బాధ్యతలను ఆమె అలవోకగా చేయగలదు.ఆమెలోని గొప్పదనం ఏంటంటే ఓ వైపు ఇంటిని చక్కబెడుతూనే మరోవైపు సంఘంలోనూ ఎన్నో పాత్రలు పోషిస్తుంది.మగవారికి సమానంగా టీచర్,పోలీస్,పొలిటిషన్,మహిళా జర్నలిస్టులు,క్రీడల,వైలెట్ వంటి బాధ్యతలను కూడా ఆమె స్వీకరించి వందశాతం వాటికి న్యాయం చేస్తుంది.నేటి కాలంలో స్త్రీలు సాధించిన విజయాలు అంటుతూన్నయి.వీటన్నింటికి ప్రతీకగా ప్రపంచంలోని మహిళల కోసం అంతర్జాతీయ మహిళా దినోత్సవంని ప్రారంభించారు.గతకాలంతో పోల్చితే నానాటికి మహిళలు ముందుకు సాగుతు దేశ ఆర్థికాభివృద్ధిలో కీలక పాత్రను పోషిస్తున్నారు.ప్రతి ఏడాది మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుగుతుంది. మహిళా దినోత్సవం నాడు వారు సాధించిన విజయాలకి గుర్తుగా వారిని గౌరవించే రోజు.ఇక మహిళా దినోత్సవ చరిత్ర గురించి మాట్లాడితే.నేడు అన్ని రంగాల్లోనూ ముందున్న మహిళలె ఉంటున్నారు.తమ అద్భుత తెలివి,ఆలోచన విధానంతో రోజురోజుకి పురోగతి సాధిస్తున్నారని చెప్పుకోకతప్పదు.ఈ సందర్భంగా సూళ్లూరుపేట పట్టణంలోని ప్రముఖ పరిశ్రమలో,ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో,రక్షక భటుల నిలయంలో, మరియు టీచర్స్ ఫెడరేషన్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో మహిళ దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళా ఉద్యోగులను వారి సేవలను అభినందిస్తూ వారికి సాల్వాలు కప్పి సత్కారాలు చేశారు.ఈ సందర్భంగా సూళ్లూరుపేట రక్షక భట నిలయంలో మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని రక్షక భట నిలయంలో మహిళా పోలీసుల అందించే సేవల గురించి కొన్నిడుతూ పురుషులతో సమానంగా విధి నిర్వహణలో కీలకపాత్రను పోషిస్తున్నారని అభినందించి వారికి చీరలు పంపిణీ చేసిన సూళ్లూరుపేట సిఐ ఎం మురళీకృష్ణ,సూళ్లూరుపేట ఎస్సై వేటూరి బ్రహ్మనాయుడు మాట్లాడుతూ రానున్న రోజుల్లో



అన్ని రంగాలలో మహిళల పురుషులతో సమానంగా అన్ని రంగాలలో ఇటు పరిశ్రమల్లో,పంట పొలాల,దేశ ఆర్థిక మాన్యం వంటి రంగాల్లో పురుషులే కాకుండా స్త్రీలు సైతం వారి మేధాశక్తితో సవాళ్లను ఆదిగ్రహించగలుగుతారని మహిళలకు అధిక ప్రాముఖ్యత ఉండబోతుందని తెలుపుతూ సాల్వాలు కప్పి సత్కరించారు.

## క్యాబినెట్ లో ఎస్సీ వర్గీకరణ ముసాయిదా బిల్లు ఆమోదించడం పట్ల హర్షం

**ఎం జె ఫ్ జిల్లా అధికార ప్రతినిధి దేవపంగు బాబు మాదిగ**

**స్వర్ణసాగరం సూర్యాపేట జిల్లా మార్చ్ / 08**



ఎస్ సి వర్గీకరణ ముసాయిదా బిల్లుకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నట్లు మాదిగ జర్నలిస్టలఫోరమ్ సూర్యాపేట జిల్లా అధికార ప్రతినిధి దేవపంగు బాబు మాదిగ,జిల్లా సంయుక్త కార్యదర్శి కొమ్ము మహేష్ మాదిగ తెలిపారు.శనివారం వారు మాట్లాడుతూ సుప్రీంకోర్టు తీర్పుకు అనుకూలంగా మాదిగల 30 ఏళ్ల నాటి చిరకాల కోరిక అయినా ఏ బి సి వర్గీకరణను రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎం ఆర్ పి ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ సూచనల మేరకు అమలు చేసినందుకు మాదిగల పక్షాన ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి మాదిగలు ఎల్లవేళలా అండగా ఉంటామన్నారు. అదేవిధంగా మాల ఉప కులానికి చెందిన నేతగాని వెంకటేష్ మంత్రి దామోదర రాజనర్సింహ పై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తున్నామని వెంకటేష్ తక్షణమే మంత్రికి బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.వర్గీకరణ చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,రాష్ట్ర నీటి పారుదల,పౌర సరఫరాల శాఖ మంత్రి,వర్గీకరణ కమిటీ చైర్మన్ ఉత్తమ్ కుమార్ రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు.

## బ్రిలియంట్ పాఠశాలలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

**డోర్నకల్ స్వర్ణసాగరం మార్చి 08**



డోర్నకల్ స్థానిక బ్రిలియంట్ పాఠశాలలో శనివారం మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాలలో ప్రతి సంవత్సరం, మహిళా దినోత్సవం సందర్భంగా 10 సంవత్సరాలు పూర్తి చేసుకున్నటువంటి ఉపాధ్యాయులకు ప్రత్యేక బహుమతి ఇచ్చే కార్యక్రమం కొనసాగుతుంది. పాఠశాలలో టీచర్ గా పది సంవత్సరాలు పూర్తి చేసుకున్న రమ్య టీచర్ 5,వేలు రూపాయలు అలాగే పది సంవత్సరాలు పూర్తి చేసుకున్న ఆయా ఉమా కు 2వేల రూపాయలు నగతు ను పాఠశాల కరస్పాండెంట్ వక్కంతుల అప్పారావు, ప్రధానం చేశారు. అనంతరం మహిళా ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. పాఠశాలలో వారు

## అనుశ్రీ ఎడ్యుకేషనల్ అకాడమి సంస్థ డైరెక్టర్ ను సన్మానించిన ఉద్యోగులు

**స్వర్ణసాగరం సూర్యాపేట జిల్లా మార్చ్ / 08**



మహిళా సాధికారికతకు వారు సుదూర ప్రాంతాలకు వెళ్లకుండా అందుబాటులోనే సంస్థ స్థాపన బ్యూటిషియన్,టైలరింగ్,ప్రీ ప్రైమరీ,ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ టీచర్ మరియు కంప్యూటర్ వంటి టెక్నికల్ విద్యలను కార్పొరేట్ స్థాయిలో అతితక్కువ ఫీజులతో విజయవంతంగా అందిస్తున్న వైనం.వేసవి సెలవులలో విద్యార్థులకు ప్రత్యేకంగా 30 రోజుల క్రాష్ కోర్సుల నిర్వహణ అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా హుజూర్ నగర్ లింగగిరి రోడ్ లో గల అనుశ్రీ ఎడ్యుకేషనల్ అకాడమి నందు విధులు నిర్వహిస్తున్న టీచింగ్ ఫాకల్టీ మరియు విద్యార్థులు ఆ సంస్థ యొక్క డైరెక్టర్ శ్రీమతి మల్ రెడ్డి అనూషని శాలువాలతో ఘనంగా సత్కరించి వారికి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా సంస్థ డైరెక్టర్ మాట్లాడుతూ ఈ ప్రాంతంలో మహిళలు వారి స్వశక్తి తో కుటుంబానికి ఆర్థికంగా అండగా నిలబడే స్థాయికి ఎదగాలని మహిళలకు అదుబాటులో కి ఈ కోర్సులను అతి తక్కువ ఫీజు తో నేర్పించటమే కాక జాతీయ స్థాయిలో గుర్తింపు ఉన్న సర్టిఫికెట్ జారీ చేయడం జరుగుతుందని.అదే విధంగా నిరుద్యోగులకు, విద్యార్థులకు ఈ వేసవి సెలవులలో 30 రోజుల క్రాష్ కోర్సులతో పాటు స్పోకెన్ ఇంగ్లీష్ ఉచితంగా అందిస్తున్నామని ఈ చక్కని అవకాశాన్ని అందరు ఉపయోగించుకోవాలని ఆకాంక్షించారు.వివరాలకు ఈ క్రింది ఫోన్ నెంబర్లు సంప్రదించమని సూచించారు.7993470575,9381863895.

## పై తరగతులను పెంచండి

**నాగలాపురం స్వర్ణ సాగరం మార్చి 07:**



తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గం నాగలాపురం పట్టణంలోని పడమర హరిజనవాడలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గా మరియు మోడల్ పాఠశాలగా అనుమతిస్తూ ఉత్తర్వులు ఇవ్వాలని పాఠశాలలోని విద్యార్థుల తల్లిదండ్రులు,పాఠశాల చైర్మన్ సుబ్రమణి,ఆధ్వర్యంలో సమావేశం జరగడం అయ్యింది ఈ సమావేశంలో వైస్ చైర్మన్ రాజా,టిఎన్ఎస్ఎఫ్ తిరుపతి పార్లమెంట్ కార్యదర్శి ఎలుమలై,ఫ్యాన్స్ కమిటీ మెంబర్స్ ప్రకాష్,మహేష్, వైఎస్ఆర్సిపి సోషల్ మీడియా కన్వీనర్ మహేష్,పార్తిబన్,వీరరాఘోడు,సరళ, మంజు,ఉమా,ముత్తు,ఈ సమావేశానికి హాజరైన తల్లిదండ్రులు మా పిల్లలు పదో తరగతి వరకు పడమర హరిజనవాడ లోనే ఉంటే బాగుంటాయని కోరారు.

## గ్రేడ్స్ సంస్థ అదేనేత శేషాద్రి ఆధ్వర్యంలో మహిళమణులకు సన్మానం







**బంగారుపాళ్యం.స్వర్ణసాగరం.మార్చి 8**

చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాళ్యం మండల కేంద్రంలో రాజా వీధిలోని ప్రాథమిక పాఠశాల నందు నెహ్రూ యువ కేంద్రం చిత్తూరు మరియ్ గ్రేడ్స్ స్వచ్ఛంద సేవ సంస్థ అధినేత శేషాద్రి ఆధ్వర్యంలో అంతర్ జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో నెహ్రూ యువ కేంద్రం కోఆర్డినేటర్ ప్రదీప్ బెహరా మాట్లాడుతూ మహిళలు అన్నిర%శీ%గాలలో ముందుండాలని మహిళా సాధికారికత గురించి తెలియచేయశారు గ్రేడ్స్ సంస్థ గత 15 సంవత్సరాలుగా ఎన్ వై కే తో అనుబందంగా అనేక సేవకార్యక్రమాలు చేసారు అన్నారు. గ్రేడ్స్ సంస్థ అధ్యక్షులు డాక్టర్ శేషాద్రి మాట్లాడుతూ మహిళలకు మహిళా దినోచ్ఛవ శుభాకాంక్షలు తెలియచేయస్తూ బంగారుపాళ్యం మండలం లో వివిధ రంగాలలో ప్రతిభ కనబరిచిన, సీనియర్ ఉపాధ్యాయనిలకు, పారిశుద్ధ కార్మికులకు, ఐసీడీస్ సేవకురాలకు, హెల్త్ వర్కరుకు,మహిళా పోలీస్ కు బబితాస్కూల్ టీచర్ కు దుస్సాలువ మరియు జ్ఞాపిక ఇచ్చి మొత్తం 17 మందికి మహిళలను సాలువతో సన్మానించిన ఘనంగ సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు దనంజయ రాజు మాట్లాడుతూ మహిళలకు గ్రేడ్స్ సంస్థ అధినేత శేషాద్రి గత 20 సంవత్సరాలుగా చేస్తున్న సేవలను తెలియచేయస్తూ మహిళలకు శుభాకాంక్షలు తెలియచేయశారు. బంగారుపాళ్యం సర్పంచ్ ఎంబి ఉమాదేవి మాట్లాడుతూ గ్రేడ్స్ సంస్థ తరుపున మహిళలను సత్కరించడం చాలా సంతోష కరమణి ఇలాంటి సేవ కార్యక్రమాలు ఎన్నో చేయాలని కోరుతున్నానని అన్నారు.మాజీ సర్పంచ్ కృష్ణమూర్తి మాట్లాడుతూ మహిళలకు శుభాకాంక్షలు తెలియచేసారు.అనంతరం మహిళలకు ఆటల పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహు మతులు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో సీఆర్పీ సుశీల,టీచర్ హేమచంద్ర,గ్రేడ్స్ సిబ్బంది దొరబాబు మహిళలు, టీచర్స్ మహిళమండలి సభ్యులు పాల్గొన్నారు

తిరుపతి

చిత్తూరు నెల్లూరు అనంతపురం

విలేకరులు కావలెను

సంప్రదించండి : 9440352036

## ప్రతి ఒక్కరూ స్త్రీకి తగిన గుర్తింపు ఇచ్చి గౌరవించటం మన ధర్మం



**పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జునరావు**

**స్వర్ణ సాగరం హుజూర్ నగర్:**

హుజూర్ నగర్ పట్టణంలో టౌన్ హాల్ నందు మహిళా దినోత్సవ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ కొత్తూరు క్రాంతికుమార్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఉద్యోగాలు పొందాలని దృఢ నిశ్చయంతో ప్రత్యేక ప్రిపరేషన్ అవుతున్న మహిళ సోదరీమణుల సమక్షంలో కేక్ కట్ చేసి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి హుజూర్ నగర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జున రావు ముఖ్యఅతిథిగా పాల్గొని సమాజంలో స్త్రీ పాత్ర కి ప్రత్యేక స్థానం ఉందని స్త్రీ లేనిదే ప్రపంచ మనుగుడా సాధ్యం కాదని మానవ జీవితంలో ప్రతి ఒక్కరూ స్త్రీకి తగిన గుర్తింపు ఇచ్చి గౌరవించటం మన ధర్మమని తెలియజేస్తూ ప్రతి ఒక్కరికి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో గంజి శివ ఎడవల్లి వీరబాబు పాల్గొన్నారు.

## జనసేన వీర మహిళ ఆధ్వర్యంలో గిరిజనులకు చీరల పంపిణీ



**మహిళా దినోత్సవ సందర్భంగా గుమ్మినేని వాణి భవాని నాయుడు**

**ముత్తుకూరు స్వర్ణ సాగరం మార్చి 8**

మండలంలోని జంగాల కండ్రిగ గిరిజన కాలనీలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో సర్వేపల్లి నియోజకవర్గ సమన్వయకర్త బొబ్బేపల్లి సురేష్ నాయుడు అధ్యక్షతన ప్రపంచ మహిళా దినోత్సవ సందర్భంగా వీర మహిళ గుమ్మినేని వాణి భవానీ నాయుడు ద్వారా గిరిజన మహిళలకు చీరలు పంపిణీ చేశారు ఈ సందర్భంగా సురేష్ నాయుడు మాట్లాడుతూ మహిళల కోసం ఆయా విభాగాలలో ప్రాధాన్యత కల్పించడంలో పవన్ కళ్యాణ్ కృషిని కొనియాడారు. స్వాతంత్ర్య సమరంలో మహిళలు వీర నారులుగా కథనరంగంలో విజృంభించిన సంగతిని వివరించారు మహిళలు ఓర్పుతో పాటు పోరాట పటిమ ద్వారా రాజకీయాలలో ఉన్నత విలువలు పొందారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ శ్రీహరి అశోక్ మస్తాన్ రెహమాన్ చిన్న తదితరులు పాల్గొన్నారు

## అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించిన -పులి శ్రీకాంత్




**స్వర్ణ సాగరం- శ్రీకాళహస్తి**

శ్రీకాళహస్తి గవర్నమెంట్ హాస్పిటల్ నందు మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది....పులి శ్రీకాంత్ .. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని శ్రీ కాళహస్తి లోని ఏరియా హాస్పిటల్ నందు స్టాఫ్ నర్స్ మరియు శానిటైజర్ వర్కర్స్ ను ఘనంగా సత్కరించడం జరిగింది..పులి శ్రీకాంత్ మాట్లాడుతూ ప్రతి మనిషి యొక్క పుట్టుక నుంచి తుది శ్వాస విడిచే అంతవరకు మనకు ఏ చిన్న అనారోగ్యం సమస్య వచ్చినా కులమతాలకు అతీతంగా సేవలందిస్తున్న నర్సులను మరియు శానిటైజర్ వర్కర్స్ ను సత్కరించడం జరిగింది.. ప్రతి మనిషికి అనారోగ్యం సోకినప్పుడు మన కన్న తల్లిదండ్రులు ఎంత జాగ్రత్తగా చూసుకుంటారో అదే జాగ్రత్తతో ప్రతి ఒక్కరిని సేవా దృక్పథంతో తమ సేవలను నిరంతరం అందిస్తున్న ఈ తల్లులు యొక్క సేవలను ప్రతి ఒక్కరు మర్చిపోరాదని కొనియాడారు. మదర్ థెరిస్సా లాంటివారు ఇచ్చిన స్ఫూర్తితో ప్రతి ఒక్కరు సేవలను అందిస్తూ మహిళలు ముందుకు సాగుతున్నారు. అదేవిధంగా శానిటైజర్ వర్కర్స్ కూడా మనం విడిచే మలినాలను శుభ్రం చేస్తూ నిరంతరం శ్రమిస్తూ మనకు ఏ ఇతర రోగాలు సోకకుండా ప్రతినిత్యం శ్రమిస్తూ సేవలందిస్తున్న వారి శ్రమను, సేవలను ప్రతి ఒక్కరూ గుర్తు పెట్టుకోవాలని కొనియాడారు.. ఈ కార్యక్రమంలో ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ స్టేట్ జనరల్ సెక్రెటరీ సైమన్ శ్రీనివాస్ గారు. రిటైర్డ్ బిఎస్ఎన్ఎల్ నాగరాజు గారు. చందమామల కోటయ్య గారు. తదితరులు పాల్గొన్నారు..

# "సంసారాన్ని సంరక్షించేది 'మహిళలే'

## "మహిళలు శక్తి స్వరూపులు"మహిళా సదస్సులో'సన్నారెడ్డి'



తోటపల్లి గూడూరు స్వర్ణ సాగరం మార్చి 8

మహిళలు శక్తిస్వరూపులని పురాణ యుగం నుంచి నేటి వరకు పూజింపబడుతున్నారని టిడిపి మండల పార్టీ అధ్యక్షులు సన్నారెడ్డి సురేష్ రెడ్డి పేర్కొన్నారు శుక్రవారం వెలుగు కార్యాలయంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా పాల్గొని తన సందేశం అందజేశారు. తోటపల్లి గూడూరు మండల పరిషత్తు ద్వారా ఎంపికైన ప్రజాప్రతినిధులు మహిళలు కావడం వారు ప్రజాసేవ అందించడం అభినందనీయమన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళాభ్యుదయానికి అధిక ప్రాధాన్యత ఇవ్వడం పట్ల హర్ష వెలిబుచ్చారు ఈ సందర్భంగా మహిళా ప్రజాప్రతినిధులను సన్మానించారు ఈ సన్మానకార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యదర్శి బొమ్మి సురేంద్ర మండల పార్టీ ప్రధాన కార్యదర్శి ముత్యాల శ్రీనివాసులు ఎంపీటీసీ కొణతం రఘు బాబు మాజీ ఎంపీపీఇంగిలాల నిర్మలమ్మ నెల్లిపూడి సుధాకర్ మాగుంట రమణారెడ్డి గోపిరెడ్డి వెంకటేశ్వర్లు తమ్మిరెడ్డి వెంకటేశ్వర్లు తెలుగు యువత అధ్యక్షులు మన్నెం కిరణ్ పొదుపు గ్రూపు సభ్యులు పాల్గొన్నారు

### వెలుగు కార్యాలయంలో నిర్వహించిన మహిళా సదస్సులో' బొమ్మి' 'సన్నారెడ్డి '


తోటపల్లి గూడూరు స్వర్ణ సాగరం మార్చి 8

సంసారాన్ని పరిరక్షించి కుటుంబ గౌరవం పెంచేది మహిళలే అని తోటపల్లి గూడూరు మండల టిడిపి రాష్ట్ర కార్యదర్శి బొమ్మి సురేంద్ర మండల పార్టీ అధ్యక్షులు సన్నారెడ్డి సురేష్ రెడ్డి పేర్కొన్నారు శనివారం మండలంలోని వెలుగు కార్యాలయంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొని తమ తమ సందేశాలు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్థానిక సంస్థల నుంచి ఐక్యరాజ్యసమితి వరకు మహిళలు ఉన్నత ఆశయాలతో కృషిచేయడాన్ని ఆయన అభినందించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సహకారంతో మహి ళా అభివృద్ధికి అనేక సంక్షేమ కార్యక్రమాలు పథకాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. డ్వాక్రా పొదుపు సంఘాలు శక్తి వంచన లేకుండా పనిచేయడాన్ని వివరించారు. ఈ సందర్భంగా ప్రజా ప్రతినిధులను సన్మానించారు. వెలుగు ఏపిఎం అధ్యక్షతన నిర్వహించిన సదస్సులో ఎంపీడీవో వెంకటేశ్వర్లు టిడిపి మండల పార్టీ ప్రధాన కార్యదర్శి ముత్యాల శ్రీనివాసులు జెడ్పిటిసి శేషమ్మ ఎంపీటీసీ కొణతం రఘుబాబు మాజీ ఎంపీపీ ఇంగిలాల నిర్మలమ్మ నెల్లిపూడి సుధాకర్ మాగుంట రమణారెడ్డి గోపిరెడ్డి వెంకటేశ్వర్లు తమ్మిరెడ్డి వెంకటేశ్వర్లు తెలుగు యువత అధ్యక్షులు మన్నెం కిరణ్ పొదుపు గ్రూపు సభ్యులు పాల్గొన్నారు



## డివైడర్ను ఢీకొన్న కారు సాఫ్ట్ వేర్ ఇంజనీర్ మృతి

పెళ్ళకూరు స్వర్ణసాగరం మార్చి 8.



71వ నంబరు జాతీయ రహదారిపై తాల్వాయిపాడు గ్రామ సమీపంలో శనివారం తెల్లవారుజామున బెంగళూరు నుండి గుడివాడ వెళుతున్న కారు ప్రమాదవశాత్తు డివైడర్ ను ఢీకొన్నది. ఈ ఘటనలో కారులో ప్రయాణిస్తున్న సాఫ్ట్ వేర్ ఉద్యోగి సతీష్ కుమార్ అనే వ్యక్తి మృతి చెందాడు. ఆయన స్నేహితురాలు శిరీషకు తీవ్ర గాయాలు అయినాయి. పోలీసుల సమాచారం మేరకు వివరాలు. సాఫ్ట్ వేర్ ఇంజనీర్లు సతీష్ కుమార్, స్నేహితురాలు శిరీష కారులో బెంగళూరు నుంచి గుడివాడకు వెళుతున్నారు. మార్గం మధ్యలో తాల్వాయిపాడు గ్రామ సమీపంలో ఫ్లై ఓవర్ డివైడర్ను ప్రమాదవశాత్తు కారు ఢీకొన్నది. ఈ ఘటనలో సతీష్ కుమార్ మృతి చెందాడు. గాయాలైన శిరీషను చికిత్సల నిమిత్తం నాయుడుపేటకు తరలించారు. సమాచారం అందుకున్న ఎస్ఐ నాగరాజు సంఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## మడకం లక్ష్మి ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు



పోలవరం మర్చి 8 స్వర్ణ సాగరం

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా పోలవరం పట్టణం లో తెలుగుదేశంపార్టీ సినియర్ మహిళా నాయకురాలు ఫైర్ బ్రాండ్. మడకం లక్ష్మి ఆధ్వర్యంలో మహిళల సమక్షంలో కేక్ కట్ చేసి ముందుగా బాలికలకు కేక్ అందివ్వటం జరిగింది. మడకం లక్ష్మి మాట్లాడుతూ అంతర్జాతీయంగా మహిళలు అన్ని రంగాలలో పురుషులతో సమానంగా విజయాలు సాధిస్తున్నారని మన దైవం రాష్ట్ర చంద్రబాబు మన మహిళలకు ఎన్నో పథకాలు ప్రవేశపెట్టారని మనం సద్వినియోగం చేసుకోవాలన్నారు..

## అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మేఘాలమ్మకు శాలువ కప్పి సన్మానం చేసిన మహిళలు



కొయ్యలగూడెం మర్చి 8 స్వర్ణ సాగరం

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కొయ్యలగూడెం పట్టణ తెలుగు మహిళా అధ్యక్షురాలు దొడ్డపనేని దుర్గాదేవి మరియు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మహిళ ఆర్గనైజింగ్ సెక్రెటరీ శ్రీమతి గంగిరెడ్ల మేఘాదేవి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం కేక్ కట్ చేసి జరుపుకోవడం జరిగినది సన్మానం చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకురాలు కొత్త రమా, శశికళ, మణి, సంధ్యారాణి తదితరులు మహిళలు పాల్గొన్నారు

## మహిళలు అణచివేయబడుతున్నారు-సుగుణ చెరుకుల

### జాతీయ బీసీ వెల్ఫేర్ మహిళా ప్రధాన కార్యదర్శి-సుగుణ చెరుకుల

రేణిగుంట స్వర్ణ సాగరం మార్చి 08



మహిళా ఓదార్పు సంగం ఆధ్వర్యంలో రేణిగుంటలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జాతీయ బీసీ వెల్ఫేర్ అసోసియేషన్ మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి-సుగుణ చెరుకుల మాట్లాడుతూ మహిళలు తీవ్ర వివక్షను ఎదుర్కొంటున్నారు, సంపాదన మహిళలదే అయినా ఏటీఎం కార్డులు పురుషుల జేబులో ఉంటాయి, పదవులు మహిళలవే అయినా అధికారం చెలాయించేవారు పురుషులు, ఆస్తులు మహిళలవే అయినా ఆధిపత్యం మాత్రం పురుషుల చేతుల్లో ఉంటుంది అని ఈ సందర్భంగా ఆవేదన వ్యక్తం చేసారు. చరిత్రలో సైతం మహిళలపై ఆంక్షలు ఉన్నట్లు ఈ సందర్భంగా ఆమె ప్రస్థావించారు. భారత రాష్ట్రపతి పదవిలో మహిళ ఉండడం గర్వించదగ్గ విషయమే అయినా, దేశంలో మహిళలపై జరుగుతున్న దాడులు, అత్యాచారాలు, లైంగిక వేధింపులు మాత్రం జరుగుతూనే ఉన్నాయన్నారు. పురుషాధిక్య ప్రపంచంలో మనుగడ సాధించాలంటే మహిళలు అన్ని రంగాలలో రానించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రగతి సంస్థ డైరెక్టర్ కె.వి.రమణ మాట్లాడుతూ బాలికల శాతం గణనీయంగా తగ్గింది. తల్లి గర్భం నుంచే ఆడపిల్ల వివక్షకు గురి అవుతోంది. బాల్య వివాహాలు, బాలకార్మిక వ్యవస్థకు ఎక్కువగా బలి అవుతున్నది ఆడపిల్లలే అని ఆందోళన వ్యక్తం చేసారు. ఆడపిల్లల చదువును ప్రోత్సహిస్తే సమాజంలో లింగ సమానతను సాధించవచ్చు అని ఈ సందర్భంగా తెలియజేసారు. మహిళా ఓదార్పు సంఘం ప్రెసిడెంట్ పూమని మాట్లాడుతూ మహిళలు ఎల్లవేళలా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మానసికంగా మహిళలు ఎంతో బలమైన వారే అయినప్పటికీ శారీరక బలం లేని కారణంగా బయటకు వెళ్లినప్పుడు జాగ్రత్త వహించాలని, పిల్లలను బాగా చదివించాలని, మగ బిడ్డలకు మహిళల ప్రాధాన్యత గురించి మనమే నేర్పించాలని ఈ సందర్భంగా తెలియజేశారు. రేణిగుంట మండలం బిజెపి పార్టీ మహిళా నాయకురాలు తేజోవతి మాట్లాడుతూ ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేసింది ప్రస్తుతం మన దేశ రాష్ట్రపతి కూడా ఒక మహిళ, కీలకమైన కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి కూడా మహిళ, దేశ అత్యున్నత అధికారులలో చాలామంది మహిళలే. స్వచ్ఛభారత్ మొదలు ఉచిత గ్యాస్ సిలిండర్లు ముద్ర లోన్లు మొదలగు అనేక సంక్షేమ పథకాలతో మహిళా సాధికారతకు బిజెపి పార్టీ పెద్దపీట వేసిందని ఈ సందర్భంగా తెలియజేశారు. సమావేశంలో భాగంగా కళాజాతలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. సమావేశం అనంతరం గత 25 సం. లు గా మహిళల అభివృద్ధికి కృషి చేస్తున్న మహిళా ఓదార్పు సంగం సభ్యులందరిని సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రేణిగుంట మండలం రాజకీయ ప్రతినిధులు, మహిళా ఓదార్పు సంగం సభ్యులు, ఆశా ఎన్.జి.ఓ డైరెక్టర్ జూలియన్ రాజు, ప్రగతి సంస్థ ప్రాజెక్టు కో ఆర్డినేటర్ కె.నారాయణ, మండల కో ఆర్డినేటర్లు జయలక్ష్మి, బోస్, ప్రభాకర్, సిబ్బంది సురేష్, సిబ్బంది మొదలగువారు పాల్గొన్నారు.

## జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాస్ ఆధ్వర్యాన భారీగా బీజేపీలో చేరిన మహిళామణులు

### మహిళా దినోత్సవాన రేణిగుంట మండల మహిళా జ్యోతి సేవా సమైక్య అధ్యక్షురాలు భారతి బిజేపి తీర్ధం పుచ్చుకున్నారు

రేణిగుంట స్వర్ణ సాగరం మార్చి 08



అంతర్జాతీయ మహిళా దినోత్సవాణ్ణి పురస్కరించుకొని జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాస్, డి.వి. రమణ మరియు భారతి తన అనుచరులు సుమారు 50 మందిని బీజేపీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సామంచి శ్రీనివాస్, మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా భారీ సంఖ్యలో మహిళలు పార్టీలో చేరడం చాలా సంతోషంగా ఉందని, ముఖ్యంగా ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేసేందుకు ప్రతి ఒక్క కార్యకర్త పనిచేయాలని తెలియజేశారు. బడుగు బలహీన వర్గాల కోసం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అనేక పథకాలు అమలు చేస్తున్నారన్నారు. పార్టీ ఆశయాలకు అనుగుణంగా పని చేస్తానని వారు తెలిపారు.ఈ కార్యమంలో రేణిగుంట మండల మహిళా జ్యోతి సేవా సమైక్య అధ్యక్షురాలు భారతి బీజీపీ తీర్థాన్ని శామంచి శ్రీనివాస్ సమక్షాన పుచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్ యాదవ్, ప్రకాష్ యాదవ్, గోపి, లీలావతి, హేమలత మరియు భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## స్వామివారిని దర్శించుకున్న కేంద్ర మాజీ మంత్రి దగ్గుబాటి పురందేశ్వరి



కాణిపాకం మార్చి 8 స్వర్ణ సాగరం

స్వామివారిని దర్శించుకున్న మాజీ కేంద్రమంత్రి దగ్గుబాటి పురందేశ్వరి. కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారిని దర్శించుకున్న రాజమండ్రి పార్లమెంటు సభ్యురాలు మరియు కేంద్ర మాజీ మంత్రివర్యులు దగ్గుబాటి పురందేశ్వరి , స్వామివారిని దర్శించుకున్నారు, వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాటు చేసి స్వామి వారి తీర్థప్రసాదాలు శేషవస్త్రం చిత్రపట్టం అందజేసిన దేవస్థానం ఈ.వో పెంచల కిషోర్ , ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, సూపర్డెంట్ కోదండపాణి, టెంపుల్ ఇన్స్పెక్టర్ రవి, కాణిపాకం ఎస్ఐ ధరణిధర్ ,స్థానిక నాయకులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## మహిళలను సన్మానించిన ఆలయ ఈవో పెంచల కిషోర్



కాణిపాకం, మార్చి 8 స్వర్ణసాగరం

మహిళలను సన్మానించిన ఆలయ ఈవో పెంచల కిషోర్ . కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి దేవస్థానం నందు ప్రపంచ మహిళా దినోత్సవం పురస్కరించుకుని దేవస్థానం కార్యనిర్వధికారి కార్యాలయం నందు దేవస్థానంలో వివిధ విభాగాల్లో పనిచేయు మహిళలతో కార్యనిర్వహణధికారి పెంచల కిషోర్ , ప్రపంచ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసి మహిళలను సన్మానించారు మహిళలతో సమావేశం నిర్వహించి సమస్యల గురించి తెలుసుకొని మహిళలకు సత్కారాలు నిర్వహించారు, ఈ కార్యక్రమంలో ఈ.ఈ వెంకటనారాయణ, ఏఈఓ లు రవీంద్రబాబు, ఎస్వీ కృష్ణారెడ్డి, ధనంజయ, హరి మాధవరెడ్డి, ప్రసాద్, సూపర్డెంట్లు వాసు కోదండపాణి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రైల్వే పెన్షనర్స్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం




రేణిగుంట స్వర్ణ సాగరం మార్చి 08

రేణిగుంట రైల్వే పెన్షనర్స్ అసోసియేషన్ కార్యాలయం నందు అంతర్జాతీయ మహిళా దినోత్సవాణ్ణి ఘనంగా నిర్వహించారు. మహిళా దినోత్సవ ప్రాముఖ్యత గురించి వక్తలు మహిళల ఉన్నతి గురించి వారి సేవలను గురించి ప్రసంగించారు. కార్యక్రమం అనంతరం మహిళలకు సత్కరించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ యస్ ఆసన్ సాహెబ్, సెక్రటరి జి జయంత్ కుమార్, రేణిగుంట గ్రామ సర్పంచ్ నగేషం, గ్రామ సచివాలయం సెక్రటరీ లలిత, రిటైర్డ్ రైల్వే నర్సింగ్ సూపరిండెంట్, నాగేంద్ర మణి, పద్మిని, సహాయ కార్యదర్శి పోసిన వెంకటేశ్వర్లు ప్రస%శీ%గించారు. కార్యక్రమానికి విచ్చేసిన గౌరవ మహిళలకు అసిస్టెంట్ సెక్రటరీలు జి రాజేంద్రప్రసాద్, వి రామమూర్తి, రవీంద్ర బాబు, టి శేషాద్రి బహుమతులు ప్రధానం చేశారు.

# శ్రీసిటీలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు





**- వేడుకల్లో పాల్గొన్న షార్ మహిళా శాస్త్రవేత్తలు**

**శ్రీసిటీ,స్వర్ణ సాగరం మార్చి 08, 2025:**

వివిధ రంగాల్లో మహిళల ప్రాధాన్యతను గుర్తిస్తూ శ్రీసిటీ మరియు స్థానిక పరిశ్రమలు శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నాయి. షార్ మహిళా శాస్త్రవేత్తలు, శ్రీసిటీ మహిళా ఉద్యోగులు ఈ వేడుకలలో పాల్గొన్నారు. ఈ సంవత్సరం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని "యాక్షన్‌ను వేగవంతం చేయండి" అనే థీమ్‌తో జరుపుకుంటున్నారు. మహిళల పురోగతిని వేగవంతం చేయడానికి ప్రపంచవ్యాప్తంగా వ్యూహాలు, వనరులు, కార్యకలాపాలను గుర్తించి, వాటి అమలుకు మద్దతు ఇవ్వడంతో పాటు మహిళలు సమాజంలో అన్ని రంగాలలో సమాన అవకాశాలు పొందాలన్న లక్ష్య సాధనకు సంబంధించిన కార్యక్రమాలను మరింత వేగవంతం చేయడం ఈ థీమ్ యొక్క ముఖ్య ఉద్దేశ్యం. ఈ దృక్పథాన్ని ఇప్పటికే సాకారం చేస్తూ, శ్రీసిటీలోని బలమైన మహిళా శ్రామికశక్తి సమాన అవకాశాలతో ప్రగతి దిశగా పయనిస్తోంది.శ్రీసిటీ బిజినెస్ సెంటర్‌లో నిర్వహించిన వేడుకలను శ్రీమతి మమతా సన్నారెడ్డి, తిరుపతి ఏఎస్పీ బిహెచ్ విమలకుమారి, సతీష్ ధావన్ అంతరిక్ష కేంద్రం షార్ సీనియర్ సైంటిస్ట్ వి.లత ప్రారంభించారు. అతిథులకు సాదర స్వాగతం పలికిన శ్రీసిటీ డైరెక్టర్ నిరీషా సన్నారెడ్డి, శ్రీసిటీ విజయంలో మహిళా ఉద్యోగుల కీలక పాత్రను ప్రస్తావించారు. సమ్మిళిత, వివక్షత లేని, ఉద్యోగి కేంద్రీకృత విధానాలు కలిగిన శ్రీసిటీ పారిశ్రామిక పర్యావరణ వ్యవస్థ, మహిళలకు అనుకూల మరియు ప్రగతిశీల పని వాతావరణాన్ని పెంపొందించిందని ఆమె పేర్కొన్నారు. 'శ్రీసిటీ – లింగ వైవిధ్యానికి చక్కని నమూనా' అన్న అంశంపై పవర్పాయింట్ ప్రదర్శన ద్వారా సమగ్ర వివరణ ఇచ్చారు.కార్యక్రమానికి హాజరైన మహిళా ఉద్యోగులను ఉద్దేశించి విమలకుమారి, లత, మమతా సన్నారెడ్డి ప్రసంగిస్తూ, ఇటీవలి కాలంలో వివిధ రంగాలలో స్త్రీల పాత్ర, ప్రభావం పెరుగుతోందని చెబుతూ, పలు అనుభవాలను పంచుకున్నారు. శ్రామికశక్తిలో మహిళల కీలక పాత్రను ప్రస్తావిస్తూ, శ్రీసిటీ తయారీ పరిశ్రమలలో వీరిని ప్రోత్సహించేందుకు చేస్తున్న ప్రయత్నాలను కొనియాడారు. శ్రీసిటీ పరిశ్రమల్లో స్త్రీ, పురుషులకు కల్పిస్తున్నసమాన అవకాశాలపై స్పందిస్తూ, గతంతో పోల్చితే ప్రస్తుతం పారిశ్రామికరంగంలో విశేష మార్పులు చోటుచేసుకోవడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా చర్చల్లో పాల్గొన్న పలువురు మహిళా ఉద్యోగులు వారి స్ఫూర్తిదాయక అనుభవాలను పంచుకున్నారు. అభివృద్ధిలో వెనుకబడిన ప్రాంతంలో పుష్కలమైన జీవనోపాధి అవకాశాలను కల్పించి, తమ ఆర్థిక ఎదుగుదలకు తోడ్పడిన శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ రవీంద్ర సన్నారెడ్డికి వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు

వేడుకల్లో భాగంగా షార్ మహిళా శాస్త్రవేత్తలు శ్రీసిటీ పరిసరాలలో పర్యటించి పారిశ్రామిక ప్రగతిని పరిశీలించారు. స్థానిక హావెల్స్, పెప్సికో పరిశ్రమలను సందర్శించి, పారిశ్రామిక కార్యకలాపాలను వీక్షించారు. పరిశ్రమల శ్రామికశక్తిలో మహిళల భాగస్వామ్యం, పని సంస్కృతి, మహిళా సాధికారతను ప్రోత్సహించే పర్యావరణ వ్యవస్థను శాస్త్రవేత్తలు ప్రశంసించారు.ఇంకా డైకిన్ ఇండియా, బ్లూస్టార్, హావెల్స్, మోండెలెజ్, వెస్ట్ ఫార్మా, పెప్సికో పరిశ్రమలలో మహిళా దినోత్సవాన్ని ఉత్సాహంగా జరుపుకున్నారు.

# విద్య వల్ల స్త్రీలకు స్వేచ్ఛ

**కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న వెల్లూరు జిల్లా కలెక్టర్ సుబ్బులక్ష్మి**

**కాణిపాకం, మార్చ్ 8 స్వర్ణ సాగరం**



విద్య వల్ల స్త్రీలకు స్వేచ్ఛ, ఆర్థిక భద్రత లభిస్తుందని, అదే సమయంలో మహిళలు తమ ఆరోగ్యం పట్ల కూడా శ్రద్ధ వహించాలని వెల్లూరు జిల్లా కలెక్టర్ సుబ్బులక్ష్మి ఐఏఎస్ శుక్రవారం తెలిపారు.వెల్లూరులోని నరువి హాస్పిటల్స్‌లో జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో ఆమె మాట్లాడుతూ, ప్రపంచాన్ని మంచి ప్రదేశంగా మార్చడంలో మహిళలు ముందున్నప్పటికీ, వారు కూడా తమ కోసం ఆరోగ్యకరమైన రేపటిని చూసుకోవాలని అన్నారు.మహిళలు ఎన్నో రంగాల్లో ముందుకు వచ్చి రాణిస్తున్న ఈ రోజు మహిళా దినోత్సవం మనందరికీ ప్రత్యేకమైన రోజు అని, నాకు ఇంటిలోని మహిళలే కుటుంబానికి మూలమని, మనం ఎక్కడికి వెళ్లినా, ఏం చేసినా ఆఖరుకు అమ్మ గుర్తుకు వచ్చేది పిల్లల కార్యకలాపాలేనని సుబ్బులక్ష్మి అన్నారు.ఆమె ఇంకా మాట్లాడుతూ జీవితంలో రాణించి పైకి వచ్చిన ప్రతి బిడ్డకు మరియు ప్రతి మనిషికి ఎల్లప్పుడూ బాధ్యతాయుతమైన తల్లి ఉంటుందని అన్నారు. ఇతర విషయాలతోపాటు, మన ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయకూడదు, మనల్ని మరియు మన కుటుంబాన్ని మనం జాగ్రత్తగా చూసుకోవాలి, నరువి హాస్పిటల్స్ తమ వద్దకు వచ్చిన ప్రజలకు అద్భుతమైన వైద్యం మరియు ఆరోగ్య సంరక్షణను అందించడం పట్ల కలెక్టర్ ప్రశంసించారు, వేలూరు వంటి పట్టణంలో ఇటువంటి ప్రపంచ స్థాయి సేవలు అందించడం విప్లవాత్మక మార్గమని పేర్కొన్నారు. నరువి హాస్పిటల్స్‌ని నడిపించిన వైస్ చైర్‌పర్సన్ అనిత సంపత్ మరియు ఇన్‌స్టిట్యూషన్‌లో అద్భుతమైన సంరక్షణ అందించినందుకు మొత్తం మెడికల్ మరియు పారా మెడికల్ టీమ్‌ను శ్రీమతి సుబ్బులక్ష్మి ప్రత్యేకంగా ప్రస్తావించారు.తన అధ్యక్ష ప్రసంగంలో డాక్టర్ జి.వి. నరువి హాస్పిటల్స్ చైర్మన్ సంపత్ మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నిజాయితీ గల అధికారిణి సుబ్బులక్ష్మి రావడం సముచితమని అన్నారు. డాక్టర్ సంపత్ మాట్లాడుతూ మహిళా విజయాన్ని సంబరాలు చేసుకోవడానికి అధికారి ఒక అద్భుతమైన ఉదాహరణ అన్నారు,భారతదేశం వంటి దేశంలో, దాని చరిత్రలో స్త్రీలు జరుపుకుంటారు మరియు పూజించబడ్డారు. నరువి ఆసుపత్రులు మహిళా సాధికారత మరియు అభ్యున్నతికి అంకితం చేశాయని వారి శ్రామిక శక్తిలో 60% మా కుటుంబం మహిళలే అని ఆయన అన్నారు.భారతదేశం ప్రభుత్వాధినేతలను మరియు రాష్ట్రాల అధిపతులను మహిళలుగా చూసింది మరియు వారు భారతదేశంలో లేదా ప్రపంచవ్యాప్తంగా నాయకత్వ స్థానాల్లో అన్ని రంగాలలో రాణిస్తున్నారు. వైద్య రంగంలో, మహిళలు ఎక్కువ ఉత్పాదకత కలిగి ఉన్నారు మరియు ముఖ్యంగా నర్సింగ్‌లో, మహిళలు వారికి సహజంగా వచ్చే కరుణ మరియు దయ వంటి సద్గుణాలతో పరధ్యానం లేకుండా పనిచేశారు.అంతకుముందు సాయంత్రం నర్సింగ్ మేనేజర్ శ్రీమతి అనంతి స్వాగతం పలికారు. మహిళా సాధికారతపై నియోనాటాలజిస్ట్ డాక్టర్ అశ్వత, డాక్టర్ నర్మద, డెర్మటాలజిస్ట్ డాక్టర్ సుజాత తమ అభిప్రాయాలను పంచుకున్నారు, సుబ్బులక్ష్మిని అనిత సంపత్ సన్మానించారు, మానవ వనరుల శాఖ అసోసియేట్ మేనేజర్ అరుణ సభకు ధన్యవాదాలు తెలిపారు.

# సిసి రోడ్లు డ్రైనేజీలు వేసి వాటర్ ప్యూరింగ్ లేకుండా వదిలేసిన వైన్యం

**పోలవరం బుట్టాయిగూడెం (స్వర్ణ సాగరం) మర్చి 8**



ఎంతో ప్రతిష్టాత్మకంగా పంచాయతీలను అభివృద్ధి చేయాలని ఆలోచనతో కూటమి ప్రభుత్వం ఏర్పడిన దగ్గర నుండి మండలాల్లో, గ్రామాల్లో సీసీ రోడ్లు డ్రైనేజీలు నిర్మిస్తున్నారు.బుట్టాయిగూడెం మండలంలో సీసీ రోడ్లు డ్రైనేజీలు వేసి వాటర్ ప్యూరింగ్ లేకుండా వదిలేసిన వైన్యం సీసీ రోడ్లు డ్రైనేజీలు వేసిన దగ్గరనుండి ఎన్ని రోజులు వాటర్ ప్యూరింగ్ చేయాలి..?అస్సలు చేస్తున్నారా అధికారులు ఎందుకు పట్టించుకోవడంలేదుసీసీ రోడ్లు, డ్రైనేజీలు పోస్తున్న సమయంలో ఎంతవరకు నాణ్యత ప్రమాణాలు పాటిస్తున్నారు. ఎందుకు అధికారుల పర్యవేక్షణ ఉండడం లేదు.ప్రజలకు పోసేదే కదా మనకెందుకులే అన్నట్లు అధికారులు వ్యవహరిస్తున్నారా.. అధికారులు మన చేతుల్లోనే ఉన్నారు అని కాంట్రాక్టర్లు వ్యవహరిస్తున్నారా..పోసిన ప్రతి సిసి రోడ్డుకు మార్జిన్ పక్కన మట్టి తోలాల్సి ఉన్న ఇప్పటివరకు కాంట్రాక్టర్ ఎందుకు మట్టి తోలలేదు .మార్జిన్ లో మట్టి తోలకపోవడంతో ద్విచక్ర వాహనదారులు మార్జిన్ పైన పడితే పరిస్థితి ఏమిటి అని ప్రశ్నిస్తున్న స్థానికులు.బుట్టాయిగూడెం మండలంలో ఎన్ని మీటర్ల వరకు సిసి రోడ్లు ఎన్ని మీటర్ల వరకు డ్రైనేజీ లు కట్టేరు అనేది తెలియాల్సి ఉంది

# ప్రపంచ మహిళా దినోత్సవ సందర్భంగా మహిళా పోలీసులను ఘనంగా సన్మానించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

**స్వర్ణ సాగరం- శ్రీకాళహస్తి**



శ్రీకాళహస్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తలపా దామోదరం రెడ్డి ఆధ్వర్యంలో తొట్టంబేడు పోలీస్ స్టేషన్ లో పనిచేస్తున్న ఉష, శారద, ఆయేషా, గార్లను దుశ్శాలువతో ఘనంగా సన్మానించి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగినది. దామోదరం రెడ్డి మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా వివిధ రంగాలలో మహిళలు సాధించిన విజయాలను గౌరవించటానికి మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జరుపుకోవడం ప్రపంచవ్యాప్తంగా జరుగుతుందన్నారు, అదేవిధంగా మహిళలు ఇకపై పురుషులపై ఆధారపడనవసరం లేకుండా మహిళలు ప్రతి అంశం లోను స్వతంత్రంగా ఆత్మవిశ్వాసంతో ముందుకు వెళ్లగలరని ప్రపంచం మహిళా సాధికారత వైపు అడుగులు వేస్తోందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి కరీముల్లా, శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు సురేందర్ రెడ్డి, కేకేసి నియోజకవర్గ అధ్యక్షులు షేక్ అన్సర్, మైనారిటీ సెల్ యువజన అధ్యక్షులు షేక్ జామ్లేష, యువజన ఉపాధ్యక్షులు షేక్ సలీం, బంగారి రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు

# తెలుగుదేశం పార్టీ - ఒక జీవ నది లాంటిది

**-బిసి విభాగం, తెలుగుదేశం పార్టీ...శీకాళహస్తి. స్వర్ణ సాగరం -శ్రీకాళహస్తి**



అగ్రవర్ణాల దురహంకార రాజకీయాలకు బలవుతూ, అటు రాజకీయంగా, ఇటు సామాజికంగా అణచివేతకు గురైన బడుగు బలహీన వర్గాలను అక్కున చేర్చుకొని, వారిలో ఆత్మస్థైర్యం నింపిన తెలుగుదేశం పార్టీ – ఒక జీవ నది లాంటిదని తెలుగుదేశం పార్టీ, బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు పేర్కొన్నారు.గడచిన నాలుగు దశాబ్దాలుగా అటు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గాని,ఇటు విభజిత ఆంధ్రప్రదేశ్ లో గాని తెలుగుదేశం పార్టీ ఎన్నో సంక్షోభాలను ఎదుర్కొని నిలబడిందని, తెలుగుదేశం పార్టీని స్థాపించిన స్వర్గీయ యన్టీఆర్ తరువాత ఎవరూ ఊహించని విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలుగుదేశం పార్టీని బలోపేతం చేశారని తెలిపారు. బలమైన కార్యకర్తల శక్తి తోనే తెలుగుదేశం పార్టీ మనుగడ సాగిస్తున్నదని గుర్తు చేశారు.శ్రీకాళహస్తి నియోజకవర్గ శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి కుటుంబం 1987 నుండి ఇప్పటి వరకు తెలుగుదేశం పార్టీ లోనే ఉన్నారని, తమ స్వార్ధ రాజకీయాల కోసం తెలుగుదేశం పార్టీ కార్యకర్తలను గాని, ప్రజలను గానీ బొజ్జల కుటుంబం ఏనాడూ మోసం చేయలేదని, గత జగన్ రెడ్డి అరాచక పాలనకు ఎదురొడ్డి పోరాడిన నాయకుడు సుధీర్ రెడ్డి అని కొనియాడారు.

శ్రీకాళహస్తి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు యస్సీవీ నాయుడు మాట్లాడుతూ శ్రీకాళహస్తి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీకి నష్టం జరుగుతున్నదని, సంక్షోభంలో ఉందని, తెలుగుదేశం పార్టీని కాపాడుకోవడానికి తాను ముందుకు వస్తానని ప్రకటించడం హాస్యాస్పదంగా ఉందని పేర్కొన్నారు.శ్రీకాళహస్తి నియోజకవర్గ శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి బాధ్యత కలిగిన ఒక శాసనసభ్యునిగా తిరుపతి రూరల్ మండలానికి చెందిన ఓటేరు చెరువు భూముల వ్యవహారాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ దృష్టికి తీసుకొచ్చి, దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న పైన పేర్కొన్న సమస్యను పరిష్కరించడానికి తగిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరడం తప్పు ఎలా అవుతుందో పెద్దలు యస్సీవీ నాయుడు చెప్పాలని కోరారు.సుధీర్ రెడ్డి కారణంగా శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ఏదో నష్టం జరిగిపోయిందని యస్సీవీ నాయుడు ఆరోపించడాన్ని తీవ్రంగా ఖండించారు.యస్సీవీ నాయుడు 2004 లో తెలుగుదేశం పార్టీకి రాజీనామా చేసినప్పుడు గాని, 2014 లో చేరి 2019 లో మరలా తిరిగి రాజీనామా చేసినప్పుడు గానీ తెలుగుదేశం పార్టీ కుంగిపోలేదు, నిబద్ధత,నిజాయితీ మరియు క్రమశిక్షణ కలిగిన కార్యకర్తల బలంతో, గోడకేసి కొట్టిన బంతి ఎంత వేగంగా తిరిగి వస్తుందో అలా తెలుగుదేశం పార్టీ పుంజుకొని, ప్రజా మద్దతుతో అధికారంలోకి వచ్చిందని తెలిపారు.కావున,యస్సీవీ నాయుడు నాయకత్వం కోసం తెలుగుదేశం పార్టీ ఎదురు చూడాల్సిన లోటు శ్రీకాళహస్తి నియోజకవర్గంలో లేదు అనే విషయాన్ని పెద్దలు తెలుసుకోవాలని హితవు పలికారు.డబ్బు, దర్పం చూపించి రాజకీయాలు చేయాలని అనుకునే వారిని అటు తెలుగుదేశం పార్టీ గాని, ఇటు సుధీర్ రెడ్డి గాని దగ్గరకు రానీయరని, కష్టనష్టాలకు వెరవకుండా తెలుగుదేశం పార్టీకి అండగా నిలిచే వారిని అమితంగా అభిమానించి, గౌరవించడంలో సుధీర్ రెడ్డి ఎక్కడా తక్కువ చేయరని కొనియాడారు.తెలుగుదేశం పార్టీ ఒక రాజకీయ కర్మాగారం అని, ఎప్పటికప్పుడు కొత్త సభ్యులను అక్కున చేర్చుకొని ప్రజా అభీష్టం మేరకు ముందుకు వెళ్ళే ఒక గొప్ప ప్రజాస్వామ్య వేదిక అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో వన్నియకుల క్షత్రియ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి, బిసి విభాగం శ్రీకాళహస్తి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మునిరాజా యాదవ్, నాయీ బ్రాహ్మణ సాధికార సమితి తిరుపతి పార్లమెంటు సోషల్ మీడియా కన్వీనర్ కోట చంద్రశేఖర్, పద్మశాలి సాధికార సమితి తిరుపతి పార్లమెంటు నాయకుడు చింతగింజల సునీల్, బిసి విభాగం నాయకులు భాస్కర్, రామచంద్రయ్య, కృష్ణమూర్తి, వంశీ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా హక్కులు సాధనతోనే అంతర్జాతీయ మహిళా దినోత్సవం- ఐద్వా



**రేణిగుంట స్వర్ణ సాగరం మార్చి 08**

అంతర్జాతీయ మహిళా దినోత్సవం మార్చి 8 వ తేదీ సందర్భంగా అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా ఆధ్వర్యంలో రేణిగుంట జి.యం వీధి లోని స్థానిక సిపిఎం పార్టీ పుచ్చలపల్లి సుందరయ్య భవనం వద్ద అంతర్జాతీయ మహిళా దినోత్సవం సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఐద్వా మండల కార్యదర్శి రాజేశ్వరి, అడ్వకేటర్ అరుణ మాట్లాడుతూ ప్రజాస్వామ్యం, సమానత్వం, స్త్రీ విముక్తి, సాంఘిక- రాజకీయ- ఆర్థిక హక్కుల సమానత్వం కోసం, వరకట్నం- బాల్య వివాహాలు- సాంఘిక దురాచారాలకు వ్యతిరేకంగా మద్యం నియంత్రణ కొరకు మరియు స్త్రీలపై పెరుగుతున్న హింస- అత్యాచారాలు- వరకట్న హత్యలు- వేధింపులకు వ్యతిరేకంగా అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా నిరంతరం పోరాటం చేస్తున్నదని తెలిపారు. మహిళలందరూ ఐక్యంగా ఉద్యమిస్తే స్త్రీకి విముక్తి లభిస్తుందని అందుకు అంతర్జాతీయ మహిళా దినోత్సవం హక్కులు సాధించుకున్న కార్మిక మహిళ పోరాటం మన ఆధునిక మహిళలకు స్ఫూర్తిగా నిలిచిపోతుందని తెలిపారు. అనంతరం రేణిగుంట గౌరీ నగర్ లోని సంఘమిత్ర ఆఫీస్ వద్ద ఏర్పాటుచేసిన మహిళా దినోత్సవంలో ఐద్వా నాయకురాలు సహజ, సిఐటియు నాయకులు హరినాథ్, జన విజ్ఞాన వేదిక కన్వీనర్ వెంకటరమణ, యుటిఎఫ్ నాయకులు సురేష్ పాల్గొని మాట్లాడారు. సమాజం గమనం లో మహిళల పాత్ర ఏ విధంగా ఉండాలో తెలిపారు. ఎక్కడమ్మా నువ్వు లేనిది ఏమిటి నువ్వు చేయలేనిది, పాటను సిఐటియు మండల కన్వీనర్ హరినాథ్ ఆలపించారు. ఈ కార్యక్రమంలో ఐద్వా మండల కార్యదర్శి రాజేశ్వరి అధ్యక్షురాలు లక్ష్మి, మనీలా, అడ్వకేటర్ అరుణ, బ్యూటీ పార్లర్ శిరీష, దివ్య, రాజి, ఈశ్వరమ్మ, భారతి, సహజ తదితర మహిళలు పాల్గొన్నారు.

# స్వామివారి నిత్య అన్నదానానికి కూరగాయలు వితరణ



**కాణిపాకం మార్చి 8 స్వర్ణ సాగరం**

స్వామివారి నిత్య అన్నదానానికి కూరగాయలు వితరణ. కానిపాకం శ్రీ వరసిద్ది వినాయక స్వామివారి దేవస్థానం నందు నిర్వహిస్తున్న నిత్య అన్నదానికి కూరగాయలు వితరణ సుమారు 2.5 టన్ను దాత శ్రీనివాసులు, రవీంద్రారెడ్డి, వారి మిత్రబృందం శాంతిపురం, వాస్తవ్యులు అనుదానానికి కూరగాయలు వితరణగా అందజేశారు, ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, అన్నదానం ఇన్చార్జి గిరి, టెంపుల్ ఇన్స్పెక్టర్ రవి, తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ మహిళా దినోత్సవం కార్యక్రమం

**స్వర్ణ సాగరం బైరెడ్డిపల్లి మార్చ్ 8 :-**



చిత్తూరు జిల్లా బైరెడ్డిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుపుకొన్నారు ఈ సందర్భంగా డాక్టర్ విజయ్ చందర్ మాట్లాడుతూ మహిళా సాధికారత సాధించుటకు పోషకాహారము, విద్య, ఆరోగ్యం ,చట్టం పట్ల అవగాహన ,ఉన్నప్పుడే మహిళలు స్వేచ్ఛగా జీవింతురు అన్నారు గృహహింస, బాల్యవివాహాలు, లింగ సమానత, లింగ వివక్షత రూపుమాపాలన్నారు. సావిత్రి హెల్త్ ఎడ్యుకేటర్ మాట్లాడుతూ ప్రతి మహిళ స్వయం ప్రతిపత్తి అధికారం కలిగి ఉన్నప్పుడే ఆర్థికంగా, సామాజికంగా రాజకీయంగా, అన్ని రంగాల్లోనూ పురోగతి సాధించునున్నారు మరియు బాల్యవివాహములు, గృహహింస, భ్రూణ హత్యలను ,నివారించి చట్టబద్ధత కలిగి ఉన్నప్పుడే మహిళా సాధికారత సాధించవచ్చునన్నారు దేశాభివృద్ధికి తోడ్పడవచ్చును అని తెలిపారు ఈ కార్యక్రమంలో డాక్టర్ శాలిని సిబ్బంది పాల్గొన్నారు.

# కెనరా బ్యాంక్ ఆధ్వర్యంలో శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయానికి 10 వేల వాటర్ ప్యాకెట్స్,5 వేల వాటర్ బాటిల్స్ అందజేత

**కెనరా బ్యాంక్ మేనేజర్ కిరణ్ కుమార్**

**పోలవరం (స్వర్ణ సాగరం ) మర్చి 8**




గూటాల కెనరా బ్యాంక్ రీజినల్ ఆఫీస్ భీమవరం వారి ఆర్థిక సహాయంతో గూటాల కెనరా బ్యాంక్ ఏజీఎం తోట. రవిచంద్ర ఆద్వర్యంలో పోలవరం మండలంలో గూటాల శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి ఆలయ జీర్నోధరణ పున:ప్రతిష్ట సందర్భంగా గూటాల కెనరా బ్యాంకు తరపున 10 వేల వాటర్ ప్యాకెట్లను అలాగే 5 వేల వాటర్ బాటిళ్లు ఆలయ కమిటీ వారికి అందజేసినట్లు గూటాల కెనరా బ్యాంక్ మేనేజర్ కిరణ్ కుమార్ అన్నారు.మేనేజర్ మాట్లాడుతూ కార్పొరేట్ సామాజిక బాధ్యత క్రింద పట్టిసీమలో గత నెల ఫిబ్రవరిలో జరిగిన మహాశివరాత్రి ఉత్సవాలకు విచ్చేసిన భక్తులకు వాటర్ ప్యాకెట్ అందించమన్నారు.అలాగే ఆలయ పున: ప్రతిష్ట సందర్భంగా ఆలయ కమిటీ వారు

విజ్ఞప్తి మేరకు ఐదు వేల వాటర్ బాటిళ్లు, పది వేలు వాటర్ ప్యాకెట్లు అందిస్తున్నామని మేనేజర్ కిరణ్ కుమార్ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గూటాల కెనరా బ్యాంక్ సిబ్బంది జగదీష్, ముత్తు, గణేష్ మరియు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు కెనరా బ్యాంక్ రీజనల్ ఆఫీసర్ కు,మేనేజర్ కు మరియు బ్యాంక్ సిబ్బంది కు కృతజ్ఞతలు తెలిపారు.

# బిజినెస్

మహిళా

## దినోత్సవం సందర్భంగా ఈ బ్యాంకు ప్రత్యేక ప్రయోజనాలు!



మహిళా దినోత్సవం సందర్భంగా దేశ ఓ బ్యాంకు మహిళలకు ఒక ప్రత్యేక బహుమతిని అందించింది. బ్యాంక్ ఆఫ్ బరోడా శుక్రవారం ఆటో స్వీప్ సౌకర్యంతో దీూదీ గ్లోబల్ ఉమెన్ సేవింగ్స్ అకౌంట్‌ను ప్రారంభించినట్లు ప్రకటించింది. దీని వలన వినియోగదారులు తక్కువ ధరలకు గృహ రుణాలు, ఆటో రుణాలను పొందగలుగుతారు. అలాగే వడ్డీ రేట్లు కూడా ఎక్కువ పొందవచ్చు. మహిళా ఖాతాదారుల కోసం అటువంటి ఖాతాను ప్రవేశపెట్టిన మొదటి ప్రభుత్వ రంగ బ్యాంకు బ్యాంక్ ఆఫ్ బరోడా. ఈ ఖాతాలో రుణంపై ప్రాసెసింగ్ ఫీజు కూడా తక్కువగా ఉంటుంది. బ్యాంక్ తన కీలకమైన చీ=× ఆఫర్‌లలో ఒకటైన బ్యాంక్ ఆఫ్ బరోడా ప్రీమియం చీ=జు (రెసిడెంట్ ఎక్స్‌టర్నల్ అకౌంట్), చీ=ా (రెసిడెంట్ ఆర్డినరీ అకౌంట్) సేవింగ్స్ అకౌంట్‌లను పునరుద్ధరించింది. తద్వారా కస్టమర్లకు మరింత ప్రయోజనకరమైన బ్యాంకింగ్ అనుభవాన్ని అందించడానికి దాని లక్షణాలు, ప్రయోజనాలను మెరుగుపరుస్తుంది. బ్యాంక్ ఆఫ్ బరోడా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ బినా వహీద్ మాట్లాడుతూ.. దీూదీ గ్లోబల్ ఉమెన్ ఎన్‌ఆర్‌ఈ, ఎన్‌ఆర్‌ఓ సేవింగ్స్ అకౌంట్ నేటి ప్రపంచ భారతీయ మహిళల మారుతున్న గతిశీలతను గుర్తిస్తాయి. మహిళలకు ప్రీమియం బ్యాంకింగ్ అధికారాలు, ఆలోచనాత్మకంగా రూపొందించిన సౌకర్యాలను అందించడం ద్వారా వారిని సాధికారపరచడానికి ఇది రూపొందించింది. సవరించిన దీూదీ ప్రీమియం ఎన్‌ఆర్‌ఈ, ఎన్‌ఆర్‌ఓ సేవింగ్స్ ఖాతా అనేక బెనిఫిట్స్ తో వస్తుంది. వీటిలో మెరుగైన లావాదేవీ పరిమితులతో డెబిట్ కార్డ్, ఉచిత దేశీయ, అంతర్జాతీయ లాంజ్ యాక్సెస్, ఉచిత సేఫ్ డిపాజిట్ లాకర్లు, ఉచిత వ్యక్తిగత, విమాన ప్రమాద బీమా కవరేజ్ ఉన్నాయని బ్యాంక్ తెలిపింది.

## వారాంతం మార్కెట్లలో ఊగిసలాట



వరుసగా రెండు రోజులు లాభాల్లో సాగిన మార్కెట్లకు మళ్లీ వాణిజ్య యుద్ధ భయాలు పట్టుకున్నాయి. వారాంతం సెషన్‌లో తీవ్ర ఊగిసలాట మధ్య తుదకు నష్టాలు చవి చూశాయి. శుక్రవారం సెషన్‌లో బిఎస్‌ఇ సెన్సెక్స్ 7.51 పాయింట్లు తగ్గి 74,333కు పడిపోయింది. ఇంట్రాడేలో 246 పాయింట్లు లాభపడిన సూచీ.. మధ్యాహ్నం సమయంలో అమ్మకాలను ఎదుర్కొంది. ఎన్ఎస్‌ఇ నిఫ్టీ 7.80 పాయింట్లు పెరిగి 22,552 వద్ద ముగిసింది. ఈ సూచీ ఇంట్రాడేలో 89 పాయింట్లు రాణించింది. సెన్సెక్స్-30లో జొమాటో, ఇండస్‌ఇండ్ బ్యాంక్, ఎన్‌టిపిసి, ఇన్ఫోసిస్, హెచ్‌సిఎల్ టెక్నాలజీస్, టైటాన్, పవర్ గ్రిడ్, హెచ్‌యుఎల్, టెక్ మహీంద్రా సూచీలు అధికంగా లాభపడిన వాటిలో ముందు వరుసలో ఉన్నాయి. మరోవైపు రిలయన్స్ ఇండిస్ట్రీస్, నెస్లే ఇండియా, టాటా మోటార్స్, అదానీ పోర్ట్స్, టాటా స్టీల్, అల్ట్రాటెక్ సిమెంట్, కోటక్ మహీంద్రా బ్యాంక్ తదితర స్టాక్స్ అధిక నష్టాలను చవి చూశాయి. గురువారం విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్లు రూ. 2,377.32 కోట్ల విలువైన షేర్లు విక్రయించారు.

# టొయోటా హైలక్స్ బ్లాక్ ఎడిషన్‌లో ప్రధాన ఆకర్షణలు




టొయోటా కిర్లోస్కర్ మోటార్ నేడు భారతదేశంలో కొత్త హైలక్స్ బ్లాక్ ఎడిషన్‌ను విడుదల చేస్తున్నట్లు ప్రకటించింది. ఇది ఒడిదుడుకుల రోడ్లు మరియు రోజువారీ నగర వినియోగానికి, ఆఫ్-రోడింగ్ అడ్వెంచర్ డ్రైవ్‌లకు బాగా సరిపోయే అద్భుతమైన జీవనశైలి యుటిలిటీ వాహనాన్ని కోరుకునే కస్టమర్ల కోరికలను తీర్చడానికి. అభివృద్ధి చెందుతున్న కస్టమర్ అంచనాలను కొనసాగించడానికి రూపొందించబడినది. కొత్త హైలక్స్ బ్లాక్ ఎడిషన్ దాని సంప్రదాయ దృఢత్వం, శక్తి మరియు పనితీరును నిలుపుకుంటూ దూకుడు మరియు అధునాతనమైన ఆల్-బ్లాక్ థీమ్‌ను అందించడం లక్ష్యంగా పెట్టుకుంది. హైలక్స్ బ్లాక్ ఎడిషన్ యొక్క హృదయంలో 2.8ూ ఫోర్-సిలిండర్ టర్బో-డీజిల్ ఇంజిన్ ఉంది. ఇది 6-స్పీడ్ ఆటోమేటిక్ ట్రాన్స్‌మిషన్ (500 చీఎ టార్క్) తో అందుబాటులో ఉంది. ఇది 4 ః 4 డ్రైవ్‌ట్రెయిన్. టొయోటా యొక్క ప్రపంచ స్థాయి ఇంజనీరింగ్, అధునాతన భద్రతా లక్షణాలు మరియు అత్యుత్తమ-తరగతి సౌకర్యం హైలక్స్ బ్లాక్ ఎడిషన్‌ను దాని విభాగంలో ప్రత్యేకంగా నిలిపాయి. హైలక్స్ బ్లాక్ ఎడిషన్‌లో భద్రతకు అమిత ప్రాధాన్యత ఉంది. ఇందులో 7 ూ=ూ ఎయిర్‌బ్యాగ్‌లు, వెహికల్ స్టెబిలిటీ కంట్రోల్, ట్రాక్షన్ కంట్రోల్, ఎలక్ట్రానిక్ డిఫరెన్షియల్ లాక్ మరియు అత్యుత్తమ నిర్వహణ మరియు నియంత్రణ కోసం ఆటోమేటిక్ లిమిటెడ్ స్లిప్ డిఫరెన్షియల్ ఉన్నాయి. అదనంగా, హిల్ అసిస్ట్ కంట్రోల్ మరియు డౌన్‌హిల్ అసిస్ట్ కంట్రోల్ వంపులు మరియు కఠినమైన భూభాగాలపై మెరుగైన భద్రతను అందిస్తాయి. ఫ్రంట్ పార్కింగ్ సెన్సార్లు ఇరుకైన ప్రదేశాలలో సౌలభ్యాన్ని జోడిస్తాయి, నమ్మకంగా మరియు సురక్షితమైన డ్రైవ్‌ను నిర్ధారిస్తాయి. ఈ ఆవిష్కరణ గురించి టొయోటా కిర్లోస్కర్ మోటర్ సేల్స్-సర్వీస్-యూజ్డ్ కార్ బిజినెస్ వైస్ ప్రెసిడెంట్ శ్రీ వరీందర్ వాధ్వా మాట్లాడుతూ.. " టొయోటా వద్ద ఎప్పటికప్పుడు మెరుగైన కార్లను అందించాలనే మా నిబద్ధత మా కస్టమర్ల వైవిధ్యమైన చలనశీలత అవసరాలు మరియు ప్రాధాన్యతలను లోతుగా అర్థం చేసుకోవడంలో ముందుంటుంది. టొయోటా హైలక్స్ చాలా కాలంగా మన్నిక మరియు పనితీరుకు చిహ్నంగా ఉంది హైలక్స్ బ్లాక్ ఎడిషన్ పరిచయంతో, మేము ఈ వారసత్వాన్ని మరింత ముందుకు తీసుకెళ్తున్నాము" అని అన్నారు

# ఏపీలో ప్రీమియర్ ఎనర్జీస్ ప్లాంట్



హైదరాబాద్ కేంద్రంగా ఉన్న ప్రీమియర్ ఎనర్జీస్.. ఆంధ్రప్రదేశ్‌కు తన కార్యకలాపాలు విస్తరిస్తున్నట్లు ప్రకటించింది. ఇందులో భాగంగా ఏపీలోని నెల్లూరు జిల్లా నాయుడుపేట వద్ద 4 గిగావాట్ల సామర్థ్యం గల సోలార్ ఫొటోవోల్టాయిక్ (పీవీ) సెల్ తయారీ ప్లాంట్ ఏర్పాటు చేస్తున్నట్లు కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ చిరంజీవ్ సలూజా వెల్లడించారు. రూ.1,700 కోట్ల పెట్టుబడితో 169 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు చేస్తున్న ఈ ప్లాంట్ 2026 జూన్ నాటికి అందుబాటులోకి వస్తుందని తెలిపారు. ఈ ప్లాంట్ ద్వారా ప్రత్యక్షంగా 1,200 మందికి ఉపాధి లభిస్తుందని సలూజా చెప్పారు. దేశవ్యాప్తంగా కార్యకలాపాలు విస్తరించాలన్న వ్యూహంతో పాటు నిర్వహణా వ్యయాలు తగ్గించుకోవటం, నౌకాశ్రయానికి చేరువగా ఉండాలన్న ఉద్దేశంతో ఏపీలో ఈ ప్లాంట్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన వివరించారు. కంపెనీ ఇప్పటికే హైదరాబాద్, రావిర్యాల ఎలక్ట్రానిక్ సిటీలో 2 గిగావాట్ సెల్, 4గిగావాట్ మాడ్యుల్ స్థాపిత సామర్థ్యం గల ప్లాంట్లను నిర్వహిస్తోంది. తెలంగాణలో 4 గిగావాట్ల సోలార్ మాడ్యుల్ ప్లాంట్: కార్యకలాపాల విస్తరణలో భాగంగా గత ఏడాది తెలంగాణలోని రంగారెడ్డి జిల్లా సీతారాంపూర్ వద్ద 75 ఎకరాల విస్తీర్ణంలో రూ.3,000 కోట్ల పెట్టుబడితో 4 గిగావాట్ల సోలార్ మాడ్యుల్, 4 గిగావాట్ల సోలార్ సెల్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు చిరంజీవ్ సలూజా తెలిపారు. అయితే భారత ప్రభుత్వ మేకిన్ ఇండియా విజన్‌కు అనుగుణంగా ఉండటంతో పాటు భౌగోళికంగా కార్యకలాపాలు విస్తరించాలన్న ఉద్దేశంతో తెలంగాణలో ఏర్పాటు చేయతలపెట్టిన 4 గిగావాట్ల సెల్ ప్లాంట్‌ను ఏపీలో నెలకొల్పాలని నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. కాగా ఇప్పటికే సీతారాంపూర్‌లో ఏర్పాటు చేస్తున్న 4 గిగావాట్ల సోలార్ మాడ్యుల్ ప్లాంట్ పనులు చురుగ్గా సాగుతున్నాయని, ఇది ఈ ఏడాది డిసెంబరు నాటికల్లా అందుబాటులోకి రానుందని వెల్లడించారు. మరోవైపు మహేశ్వరం వద్ద రూ.800 కోట్లతో నెలకొల్పుతున్న 1 గిగావాట్ సెల్, 1 గిగావాట్ మాడ్యుల్ ప్లాంట్ జూన్ నాటికల్లా పూర్తి కానుందని తెలిపారు. ఈ ప్లాంట్ల ద్వారా 1,500 మందికి ఉద్యోగాలు రానున్నాయని సలూజా వెల్లడించారు.

# స్పోర్ట్స్

# రోహిత్, కోహ్లి కాదు.. ఫైనల్లో అతడే గేమ్ ఛేంజర్'



ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ-2025 టైటిల్‌ను ముద్దాడేందుకు టీమిండియా అడుగుదూరంలో నిలిచింది. దుబాయ్ వేదికగా ఆదివారం జరగనున్న ఫైనల్ మ్యాచ్‌లో న్యూజిలాండ్‌తో భారత్ తాడోపేడో తెల్చుకోనుంది. 2017 ఛాంపియన్స్ ట్రోఫీలో తుది మెట్టుపై బోల్తా పడిన భారత జట్టు.. ఈసారి మాత్రం ఎలాగైనా విజేతగా నిలవాలని పట్టుదలతో ఉంది. అందుకు తగ్గట్టు ఫైనల్ మ్యాచ్ కోసం రోహిత్ సేన ప్రత్యేక వ్యూహాలను రచిస్తోంది. హెడ్‌కోచ్ గౌతం గంభీర్ నేతృత్వంలో భారత జట్టు నెట్స్‌లో తీవ్రంగా శ్రమిస్తోంది. మరోవైపు న్యూజిలాండ్ సైతం ఛాంపియన్స్ ట్రోఫీ-2000 ఫైనల్ ఫలితాన్ని పునరావృతం చేయాలని భావిస్తోంది. 2000లో జరిగిన ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్లో కివీస్ చేతిలో మెన్ ఇన్ బ్లూ ఓటమి చవిచూసింది. అయితే అప్పటికంటే ఇప్పుడు భారత జట్టు అన్ని విభాగాల్లో పటిష్టంగా కన్పిస్తోంది. టీమిండియాను ఓడించడం అంత సులువు కాదు. ఈ నేపథ్యంలో భారత మాజీ బ్యాటర్ సబా కరీం ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. "ఛాంపియన్స్ ట్రోఫీ-2025ను గెలుచుకునేందుకు భారత్‌కు అన్ని రకాల అర్హతలు ఉన్నాయి. ప్రస్తుత భారత జట్టులో అద్భుతమైన ఆటగాళ్లు ఉన్నారు. 2013 ఛాంపియన్స్ ట్రోఫీ విజేతగా నిలిచిన తర్వాత మరోసారి 2017లో భారత్‌కు టైటిల్‌ను సొంతం చేసుకునే అవకాశం లభించింది. కానీ ఆ ఎడిషన్‌లో భారత్ తుది మెట్టుపై బోల్తా పడింది. కానీ ఈసారి మాత్రం టీమిండియా వద్ద అద్భుతమైన స్పిన్నర్లు ఉన్నారు. ఈ ఫైనల్ మ్యాచ్‌లో భారత జట్టుకు శ్రేయస్ అయ్యర్ కీలకంగా మారనున్నాడు. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లిలు ఎక్స్ ఫ్యాక్టర్లగా మారుతారని నేను అనుకోవడం లేదు. వారిద్దరూ అనుభవజ్ఞులైన ఆటగాళ్లు అయినప్పటికి.. న్యూజిలాండ్? బౌలర్ల ముందు కాస్త బలహీనంగా కన్పించే ఛాన్స్ ఉంది. అయితే ఈ సీనియర్ ద్వయం నుంచి ఫైటింగ్ నాక్స్ ఆశించవచ్చు. ప్రస్తుత జట్టుపై మాత్రం నాకు పూర్తి నమ్మక?ం ఉంది. ఇంగ్లండ్‌ను 3-0 తేడాతో ఓడించి ఈ మెగా టోర్నీలో అడుగుపెట్టారు. ఇక్కడ కూడా గ్రూపు మ్యాచ్‌లన్నీ గెలిచి.. ఆ తర్వాత సెమీస్‌లో ఆస్ట్రేలియాపై విజయం సాధించి ఫైనల్‌కు చేరుకున్నారు. రోహిత్ శర్మ అండ్ కో మంచి రిథమ్‌లో కన్పిస్తున్నారు. అయితే బ్లాక్ క్యాప్స్‌ను ఓడించడం అంత సులువు కాదు. గతంలో చాలా టోర్నమెంట్లలో చివరవరకు వచ్చి ఓటములను ఎదుర్కొన్నారు. అయితే ఐసీసీ టోర్నీల్లో మాత్రం భారత్‌పై వారికి మంచి రికార్డు ఉంది. కాబట్టి ఈ మ్యాచ్ రసవత్తరంగా సాగడం ఖాయమని" స్టార్‌స్పోర్ట్స్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో కరీం పేర్కొన్నాడు.

## ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్లో ఇండియా ఓడిపోతే.. రోహిత్ శర్మ రిటైర్ అవుతాడా?



ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్లో ఒకవేళ ఇండియా ఓడిపోతే.. రోహిత్ శర్మ భవిష్యత్తు ఏంటన్న అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఒకవేళ ఫైనల్లో ఇండియా ఓడిపోతే, కెప్టెన్ రోహిత్ శర్మ .. వన్డేలకు రిటైర్మెంట్ ప్రకటించే అవకాశాలు ఉన్నట్లు ఊహాగానాలు వినిపిస్తున్నాయి. దీనికి సంబంధించిన కథనాన్ని ఓ మీడియా రాసింది. ఇటీవల ఆస్ట్రేలియా సిరీస్‌లో ఓటమితో రోహిత్ తీవ్ర వత్తిడికి లోనైన విషయం తెలిసిందే. అయితే ఆదివారం జరిగే సీటీ ఫైనల్లో న్యూజిలాండ్‌ను ఇండియా ఢీకొట్టనున్నది. ఫైనల్లో ఒకవేళ ఇండియా గెలిస్తే, అప్పుడు రోహిత్ శర్మ తన కెరీర్‌ను మరింత కాలం పొడిగించే అవకాశాలు ఉన్నాయని ఆ రిపోర్టులో పేర్కొన్నారు. 2024లో టీ20 వరల్డ్‌కప్ గెలిచిన తర్వాత.. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, రవీంద్ర జడేజాలు.. ఆ ఫార్మాట్‌కు గుడ్ బై చెప్పేశారు. కేవలం రెండు ఫార్మాట్లు ఆడేందుకు మాత్రమే ఆసక్తి చూపారు. అయితే ఛాంపియన్స్ ట్రోఫీ తర్వాత మళ్లీ జూన్‌లో ఇంగ్లండ్‌లో ఇండియా పర్యటిస్తుంది. ఆ తర్వాత భారత్ పాల్గొనే అతిపెద్ద వన్డే టోర్నమెంట్ దగ్గర్లో ఏదీ లేదు. మళ్లీ 2027లో వన్డే వరల్డ్‌కప్ జరగనున్నది. అయితే ఛాంపియన్స్ ట్రోఫీ తర్వాత వరల్డ్‌కప్‌కు మరీ ఎక్కువ సమయం ఉన్న కారణంగా.. జట్టులో ఆటగాళ్ల మార్పులు భారీగా చోటుచేసు కునే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్లో ఒకవేళ ఇండియా గెలిచినా, లేక ఓడినా.. తన భవిష్యత్తును నిర్ణయించుకునే అవకాశం పూర్తిగా రోహిత్ చేతుల్లో ఉంటుందని రిపోర్టు ద్వారా తెలుస్తోంది. ఒకవేళ ఇండియా గెలిస్తే, జట్టులో సభ్యుడిగా రోహిత్ కంటిన్యూ అవుతాడని పేర్కొన్నారు. కెప్టెన్సీ బాధ్యతలను మరొక్కరికి అప్పగించే అవకాశం ఉన్నది. హార్దిక్ పాండ్యా లేదా శుభమన్ గిల్‌కు కెప్టెన్సీ ఇవ్వనున్నారు.


## ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్‌కు ముందు టీమిండియాకు షాక్..!



భారత్ న్యూజిలాండ్ జట్ల మధ్య ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్ మ్యాచ్‌కు ముందు టీమిండియాకు షాక్ తగిలింది. స్టార్ బ్యాటర్, రన్ మెషిన్ విరాట్ కోహ్లీ కి గాయమైంది. శుక్రవారం ప్రాక్టీస్ సెషన్ సందర్భంగా ఫాస్ట్ బౌలర్‌ను ఎదుర్కొంటున్న కోహ్లీ మోకాలి కింది భాగంలో బంతి బలంగా తగిలింది. దాంతో ఆయన ప్రాక్టీస్ నుంచి తప్పుకోవాల్సి వచ్చింది. వెంటనే టీమ్ ఫిజియో బృందం కోహ్లీకి గాయమైన చోట నొప్పిని తగ్గించే స్ప్రే కొట్టి, బ్యాండేజీ వేశారు. గాయం కొంచెం బాధిస్తున్నప్పటికీ కోహ్లీ ప్రాక్టీస్ సెషన్ ముగిసేవరకు పరిశీలిస్తూ గ్రౌండ్‌లోనే ఉన్నాడు. గాయం పెద్దగా నొప్పెం లేదని తన టీమ్‌మేట్స్‌కు, టీమ్ సపోర్టింగ్ స్టాఫ్‌కు కోహ్లీ చెప్పడం కనిపించింది. ఆ తర్వాత భారత్ కోచింగ్ సిబ్బంది కోహ్లీ గాయంపై క్లారిటీ ఇచ్చారు. కోహ్లీకి తగిలింది తీవ్ర గాయమేమీ కాదని, ఫైనల్ మ్యాచ్ ఆడేందుకు ఆయన పూర్తి ఫిట్‌గా ఉన్నాడని కోచింగ్ సిబ్బంది స్పష్టం చేశారు. కాగా, ఫైనల్లో న్యూజిలాండ్‌ను తక్కువ అంచనా వేయడానికి లేదు. ఎందుకంటే ఐసీసీ టోర్నమెంట్లలో భారత్-న్యూజిలాండ్ 16 మ్యాచ్‌లలో తలపడగా అందులో న్యూజిలాండ్ 10-6 తేడాతో ఆధిక్యంలో ఉంది. దుబాయ్ వేదికగా భారత్-న్యూజిలాండ్ మధ్య ఆదివారం ఫైనల్ మ్యాచ్ జరగనుంది.

మా కలం - సామాన్యుడి బలం
RNI No : APTEL/2020/1906
స్వర్ణసాగరం
జాతీయ తెలుగు దినపత్రిక





# నవ్వు తెప్పించేలా 'కిస్ కిస్ కిస్సిక్' ట్రైలర్

'పుష్ప 2'లో ఐటమ్ సాంగ్ ఉంది కదా! ఇప్పుడు ఆ లిరిక్స్ తోనే తెలుగులో ఓ సినిమా రిలీజ్ కాబోతుంది. 'కిస్ కిస్ కిస్సిక్' టైటిల్ తో ఉన్న ఈ చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్ మార్చి 21న థియేటర్లలోకి తీసుకొస్తున్నారు. మార్చి 1న హిందీలో 'పింటూ కీ పప్పీ' పేరుతో సినిమా రిలీజైంది. ఇప్పుడు దాన్ని పేరు మార్చి, దక్షిణాది భాషల్ల విడుదల చేస్తున్నారు. తాజాగా ట్రైలర్ రిలీజ్ చేయగా ఫన్నీగా ఉంది. హీరో ఎవరికి ముద్దుపెడితే.. ఆ అమ్మాయిలకు మరొకరితో వెంటనే పెళ్లి అయిపోయింది. ఈ క్రమంలోనే హీరో.. తన ముద్దు పవర్ వల్ల ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొన్నాడు. చివరకు ఏమైందనేదే స్టోరీలా అనిపిస్తుంది. ప్రముఖ కొరియోగ్రాఫర్ గణేశ్ ఆచార్య ఇందులో అతిథి పాత్రలో నటించాడు.



# రేఖా చిత్రం అంత గొప్పగా ఉందా

మొన్న జనవరి నెలలో విడుదలైన మలయాళం మూవీ రేఖా చిత్రం సంచలన విజయం సాధించింది. సంక్రాంతి పోటీ ఉన్నప్పటికీ ఒరిజినల్ వెర్షన్ కు హైదరాబాద్ లో కాసిన్ని స్క్రీన్లు ఇస్తే రోజుల తరబడి హౌస్ ఫుల్స్ పడ్డాయి. కేవలం పది కోట్ల బడ్జెట్ లోపే తీస్తే యాభై కోట్లకు పైగా వసూలు చేసి సెన్సషన్ అయ్యింది. తెలుగు డబ్బింగ్ కోసం ప్రేక్షకులు ఎదురు చూశారు. థియేట్రికల్ గా జరక్కపోయినా ఓటిటిలో ఆ ముచ్చట తీరింది. రాజేంద్రన్ (సిద్దికి) అనే ధనవంతుడు ఒక అడవిలోకి వెళ్లి ఫేస్ బుక్ లైవ్ లో ఆత్మహత్య చేసుకుంటాడు. స్నేహితులతో కలిసి కొన్ని సంవత్సరాల క్రితం ఒక అమ్మాయిని హత్య చేసి పూడ్చి పెట్టడమే కారణంగా చెబుతాడు. ఈ కేసు ఇన్వెస్టిగేట్ చేయడానికి పూనుకుంటాడు ఎస్ఐ వివేక్ (అసిఫ్ అలీ). దొరికిన వివరాల ప్రకారం తవ్వి చూడగా 1985లో కనిపించకుండా పోయిన రేఖా (అనస్వర రాజన్) మృతదేహమని తెలుతుంది. జూనియర్ ఆర్టిస్ట్, మమ్ముట్టి వీరాభిమానిగా ఇండస్ట్రీకి వచ్చిన రేఖ అసలెందుకు హత్యకు గురయ్యింది, దాని వెనుక దిగ్భ్రాంతి కలిగించే హంతకులు ఎవరనేది అసలు స్టోరీ. దర్శకుడు జోఫిన్ టి చాకో తీసుకున్న పాయింట్ రెగ్యులర్ క్రైమే అయినప్పటికీ దానికి మమ్ముట్టి పాత సినిమా షూటింగ్ నేపథ్యాన్ని జోడించడం రేఖా చిత్రంకి ఫ్రెష్ నెస్ తీసుకొచ్చింది. మల్లువుడ్ సినిమాల్లో సాధారణంగా చూసే ల్యాగ్ ఇందులోనూ కనిపిస్తుంది. కాకపోతే అసలు విలన్ ఎవరనేది ఊహించకుండా, సరైన సమయంలో ట్విస్టులను విప్పుకుంటూ వెళ్లిన విధానం బాగుంటుంది.



# ఛావా వీరుడికి టాలీవుడ్ స్వాగతం


హిందీ వెర్షన్ రిలీజైన మూడు వారాలకు డబ్బింగ్ విడుదల, అందులోనూ పైరసీ బారిన పడిన ముప్పు దీనికీ తప్పకపోవడం లాంటి కారణాలు ఛావా తెలుగు మీద ప్రభావం చూపిస్తాయేమోననే అనుమానాలు బద్దలయ్యాయి. ట్రేడ్ నుంచి అందుతున్న రిపోర్ట్ ప్రకారం మొదటి రోజే 2 కోట్ల 90 లక్షల దాకా వసూలైనట్టు సమాచారం. ఇది ఒక బాలీవుడ్ డబ్బింగ్ కు పెద్ద నెంబరే. ఎందుకంటే గతంలో షారుఖ్ ఖాన్, సల్మాన్ ఖాన్ లాంటి అగ్ర హీరోల అనువాదాలే పెద్ద ఫిగర్లు నమోదు చేయలేకపోయాయి. అలాంటిది ఇమేజ్ లేని విక్కీ కౌశల్ ఇంత సాధించాడంటే అది ఖచ్చితంగా శంభాజీ మహారాజ్ పుణ్యమే.ఇక్కడ గమనించాల్సిన విషయం మరొకటి ఉంది. ముందు అనుకున్నట్టు సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు రీ రిలీజ్ ప్రభావం ఛావా మీద పడింది. యూత్, ఫ్యామిలీస్, మహేష్ వెంకీ అభిమానులు ఆ సినిమా ఆడుతున్న థియేటర్లకు పోటెత్తడం ఛావా వసూళ్లను తగ్గించింది. లేదంటే ఇంకో యాభై లక్షల నుంచి కోటి దాకా అదనంగా వచ్చేదని పంపిణి చేస్తున్న గీతా ఆర్ట్స్ వర్గాల నుంచి వినిపిస్తున్న గుసగుస. నిన్న సాయంత్రం నుంచి ఛావా పికప్ బాగుందని, ప్రధాన కేంద్రాల సెకండ్ షోలు దాదాపు ఫుల్స్ పడ్డాయని అంటున్నారు. బిసి సెంటర్స్ లో కొంత నెమ్మదిగా ఉన్నప్పటికీ వారాంతానికి సెట్ అయిపోవచ్చు. ఇదే ఊపు కనక కొనసాగితే ఛావా సూపర్ హిట్ ఖాతాలో చేరిపోతుంది. ఎంత మొత్తానికి డిస్ట్రిబ్యూట్ చేస్తున్నారనే లెక్కలు ఇంకా బయటికి రాలేదు. హైదరాబాద్ లాంటి చోట్ల హిందీ వెర్షన్ ఇంకా కొనసాగిస్తున్న నేపథ్యంలో తెలుగుకు స్క్రీన్లు పెంచాలని ఫ్యాన్స్ డిమాండ్ చేస్తున్నారు.

# ఆ స్టార్ హీరోపై సంచలన వ్యాఖ్యలు

సినిమా ఇండస్ట్రీలో చాలా మంది హీరోయిన్స్ కొన్ని సినిమాలతోనే విపరీతమైన క్రేజ్ తెచ్చుకుంటున్నారు. ఒక్క సినిమా క్లిక్ అయితే చాలు తక్కువ సమయంలోనే స్టార్ హీరోయిన్ గా మారిపోతున్నారు కొందరు భామలు. కానీ మరికొంతమంది మాత్రం అలా కాదు. తక్కువ సినిమాలే చేసి ఆ ఆతరువాత కనిపించకుండా మాయం అవుతున్నారు. ఇప్పటికే తెలుగులో చాలా మంది హీరోయిన్స్ తక్కువ సినిమాలతోనే మంచి గుర్తింపు తెచ్చుకొని ఆతర్వాత టాలీవుడ్ కు దూరం అయ్యారు. అలాంటి వారిలో పైన కనిపిస్తున్న హీరోయిన్ ఒకరు. హీరోయిన్ గా సక్సెస్ అయిన ఆమె నిజజీవితంలో మాత్రం ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొంది. ఏకంగా ఓ స్టార్ హీరో సుపారీ ఇచ్చి ఆమెపై లైంగిక దాడి చేయించాడు. తెలుగులో నాలుగు సినిమాలే చేసిన ఆమె ఎవరో తెలుసా.? పైన కనిపిస్తున్న హీరోయిన్ జీవితంలో ఎన్నో ఒడిదుడుకులు ఉన్నాయి. హీరోయిన్ గా ఎంతో మంచి గుర్తింపు తెచ్చుకుంది. ఆతర్వాత టాలీవుడ్ లో నాలుగు సినిమాలు చేసింది. ఆతర్వాత కన్నడ ఇండస్ట్రీకి వెళ్లి అక్కడ వరుస సినిమాలు చేసింది. ఆమె ఎవరో కాదు అందాల భామ భావన. ఈ అమ్మడు తెలుగులో గోపీచంద్ హీరోగా నటించిన ఒంటరి సినిమాతో తెలుగు తెరకు పరిచయం అయ్యింది. ఆతర్వాత నితిన్ హీరో, శ్రీకాంత్ మహాత్మ, రవితేజ నిప్పు సినిమాల్లో నటించింది. ఆతర్వాత కన్నడ ఇండస్ట్రీకి వెళ్ళిపోయింది. అక్కడ వరుసగా సినిమాలు చేసి గుర్తింపు తెచ్చుకుంది. అయితే మలయాళ స్టార్ హీరో దిలీప్ కుమార్ భావనను కిడ్నప్ చేయించి ఆమె పై గ్యాంగ్ రేప్ చేయించాడు. ఆ దిలీప్ కుమార్ ఎవరో కాదు మంజు వారియర్ మాజీ భర్త. దిలీప్ మంజువారియర్ విడిపోవడానికి భావన కారణం అని ఆయన పగ పెంచుకొని ఆమె పై లైంగిక దాడి చేయించాడు. దిలీప్, కావ్య మాధవన్, భావన కలిసి ఓసారి యూఎస్ టూర్ కు వెళ్లారు అక్కడ దిలీప్, కావ్య మాధవన్ రిలేషన్ లో ఉన్నారని భావనకు తెలిసింది. ఆతర్వాత మంజుకు కూడా దిలీప్ పై అనుమానం వచ్చింది. దాంతో మంజు భావనను పిలిచి క్లారిటీ తీసుకుంది ఆతర్వాత ఆమె దిలీప్ కు విడాకులు ఇచ్చేసింది. విడాకుల తర్వాత దిలీప్, కావ్య మాధవన్ పెళ్లి చేసుకున్నారు. అయితే మంజు వారియర్ తో విడిపోవడానికి భావన కారణమని కోపంతో భావన పై లైంగిక దాడి చేయించాడు దిలీప్. ఈ కేసులో దిలీప్ మూడు నెలలు జైల్లోనూ ఉన్నాడు. ప్రస్తుతం అతను బెయిల్ పై బయటకు వచ్చాడు. ఇప్పటికీ కోర్టులో ఈ కేసు నడుస్తూ ఉంది.



# నాని విసిరింది చాలా పెద్ద ఛాలెంజ్



నిన్న జరిగిన కోర్ట్ ట్రైలర్ లాంచ్ ఈవెంట్ లో నిర్మాతగా నాని తన సినిమా మీద చూపించిన నమ్మకం ఇండస్ట్రీలోనే కాదు ప్రేక్షకుల్లోనూ హాట్ టాపిక్ గా మారింది. కోర్ట్ ఖచ్చితంగా మీకు నచ్చుతుందని, ఒకవేళ అలా అనిపించకపోతే ఇంకో రెండు నెలల్లో వచ్చే తన హిట్ 3 ది థర్డ్ కేస్ చూడొద్దంటూ పబ్లిక్ స్టేజి మీద చెప్పడం అనూహ్య పరిణామం. గతంలో హీరోలు ఇలాంటి సవాళ్లు విసిరారు కానీ వాళ్లంతా వైరల్ కావాలనే ఉద్దేశంతో, హైప్ కోసమే అన్నారు తప్పించి నాని రేంజ్ స్టార్ ఇంత ఓపెన్ గా స్టేట్ మెంట్ ఇవ్వడం అరుదు. అందులోనూ ప్రత్యేకంగా హైప్ పెంచాలనే ప్రయత్నాలకు నాని సహజంగా దూరంగా ఉంటాడు. ఈ లెక్కన కోర్ట్ కంటెంట్ మాములుగా ఉండబోవడం లేదనేది అర్థమవుతోంది. బాలీవుడ్ లాగా తెలుగులో కోర్ట్ డ్రామాలు అంతగా ఆడిన దాఖలాలు తక్కువ. ముప్పై సంవత్సరాల క్రితం హిందీలో బ్లాక్ బస్టర్ గా నిలిచిన దామిని ఇక్కడ ఊర్మిళగా రీమేక్ చేస్తే సూపర్ ఫ్లాప్ అయ్యింది. వకీల్ సాబ్ పవన్ కళ్యాణ్ కాకుండా వేరే హీరో చేసి ఉంటే ఇంత ఫలితం దక్కేది కాదనేది ఓపెన్ సీక్రెట్. జాలీ ఎల్ఎల్బిని సప్తగిరితో తీస్తే ఆడలేదు. జాలీ ఎల్ఎల్బి 2ని పలుమార్లు వెంకటేష్ చేద్దామనుకుని డ్రాప్ అయ్యారు. రుస్తుం, ముల్క్, సెక్షన్ 375 లాంటివి డబ్బింగ్ కు పరిమితమయ్యాయి తప్పించి రీమేక్ సాహసాలు చేయలేదు. మరి కోర్ట్ లో అన్ని వర్గాలను మెప్పించేలా ఏముంటుందనే ప్రశ్నకు సమాధానం మూడు నిమిషాల ట్రైలర్ లో చెప్పేశారు కానీ అసలు కంటెంట్ వేరే లెవెల్ లో షాకిచ్చే స్థాయిలో ఉంటుందని ఇన్ సైడ్ టాక్. ఆ నమ్మకంతోనే నాని అంత పబ్లిక్ గా బాలేదనిపిస్తే హిట్ 3 చూడొద్దని పిలుపు ఇవ్వడుగా. మార్చి 14 విడుదల కాబోతున్న కోర్ట్ మంచి టైంలో వస్తోంది.